Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 141, పేజీలు - 08
ఆదివారం, ఆగష్టు 13, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

## తెలంగాణలో
# దుశ్శాసన పర్వం

- ఈ దారుణాలు కనిపించడం లేదా.?
- పక్కా రాష్ట్రల పై చూపే ప్రేమ సొంత రాష్ట్రంపై చూపరాయే
- మన రాష్ట్ర మహిళా సమస్యలపై ట్వీట్లు చేయడం రాదా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆగస్టు 6వ తేదీ విశ్వనగరం హైదరాబాద్ శివారులోని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో కాలనీకి చెందిన పెద్ద మారయ్య(30) రోడ్డు పక్కనే ఉన్న వైన్స్‌లో ఫుల్లుగా తాగి అటుగా వెళుతున్న యువతిపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించడంతో ఆగ్రహించిన వ్యక్తి ఆమెను రోడ్డుపైనే వివస్త్రను చేశాడు. దాదాపు 15 నిమిషాల పాటు ఆ యువతి రోడ్డుపై. నగ్నంగా రోదిస్తూ కూర్చుండిపోయింది. ఆగస్టు 10వ తేదీ అర్ధరాత్రి.. శంషాబాద్ సమీపంలో ఇళ్ల మధ్యలో ఇద్దరు యువకులు ఓ మహిళను దహనం చేశారు. ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకువచ్చి పెట్రోల్ పోసి కాల్చేశారు. ఆగస్టు 11 హైదరాబాద్ సమీపంలోని మేడ్చల్ జిల్లా కొంపల్లిలో 8 ఏళ్ల బాలికపై శివకుమార్ అనే వ్యక్తి లైంగిక దాడి చేశాడు. బాధితురాలి తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వారం రోజుల వ్యవధిలో బంగారు తెలంగాణలో, విశ్వనగరం చుట్టూ మూడు ఘటనలు జరిగాయి. ఒకటి దుశ్శాసన పర్వం అయితే ఇంకోటి హత్య, మరొకటి కీచక పర్వం. ఈ ఘటనలపై ముఖ్యమంత్రి తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గానీ, దేశంలో ఎక్కడో జరిగే ఘటనలపై స్పందించే సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ గానీ నోరు మెదపడం లేదు. వీరి నివాసాలకు కూతవేటు దూరంలో ఈ ఘటనలు జరిగినా మౌనం వహించడం, ఎక్కడో కశ్మీర్, మణిపూర్, గుజరాత్, రాజస్థాన్‌లో ఘటనలు జరిగినప్పుడే దేశం ఏమైపోతోంది అంటు ట్వీట్లు చేయడం అనుమానాలకు తావిస్తోంది.

### తెలంగాణ మహిళలపై వివక్షా

తెలంగాణలో వివస్త్రను చేసినా, చంపి కాలబెట్టినా, బాలికపై లైంగికదాడి చేసినా వారి ట్వీట్లు మౌనం వహిస్తున్నాయి. అంటే తెలంగాణ మహిళలు కాదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాతయి. 8 ఏళ్ల బాలికపై కామాంధుడు దాడిచేసినా ఎమ్మెల్సీగానీ, ఐఏఎస్‌గానీ కనీసం స్పందించడం లేదు.

### సోషల్ మీడియాలో నిత్యం పోస్టులు

ఇక సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ అయితే కొన్ని రోజులుగా సోషల్

మిగతా 6లో

## మోసపూరిత వాగ్దానాలతో
# లొంగతీసుకుంటే పదేళ్లు జైల్లోనే



- ఐపీసీ 1860 స్థానంలో బీఎన్ఎస్ 2023
- మహిళలను వంచించేవారికి కఠిన శిక్ష
- లోక్‌సభలో ప్రవేశపెట్టిన మోదీ సర్కారు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తమ గుర్తింపును దాచిపెట్టి మోసపూరితంగా మహిళను వివాహం చేసుకుంటే పదేళ్ల వరకూ జైలు శిక్ష విధించే కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ముందుకు శుక్రవారం తీసుకొచ్చింది. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)1860 స్థానే భారతీయ న్యాయ సంహిత బిల్లు 2023ను తీసుకొచ్చినట్టు కేంద్ర హోం మంత్రి

మిగతా 6లో

# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే

## - కేసీఆర్ బలం లేకుండా ఎవరూ పీఎం కాలేరు

- కేంద్ర ప్రభుత్వంపై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనన్న కేటీఆర్
- అందులో బీఆర్ఎస్ పాత్ర కీలకమని జోస్యం



**యాదాద్రి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భారత రాష్ట్ర సమితి మరోసారి అధికారంలోకి వస్తుందని అందులో సందేహమే లేదని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ మూడోసారి ముచ్చటగా మీ అందరి ఆశీర్వాదంతో సీఎం

మిగతా 6లో

## కేసీఆర్‌కు నిద్రమత్తు
# వదలటం లేదు

- సీఎం కేసీఆర్‌పై వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు
- దొరకు నిద్రమత్తు వదలట్లేదని విమర్శ
- గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్

మిగతా 6లో



# పొత్తులపై కీలక వ్యాఖ్యలు



- తెలంగాణకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని విమర్శ
- కేసీఆర్ తెలంగాణ ద్రోహి అని ధ్వజమెత్తిన టీపీసీసీ చీఫ్
- తాను ఉద్యమం చేసే సమయంలో కేటీఆర్ అమెరికాలో ఉన్నారని వెల్లడి
- బీజేపీ పరిస్థితి బండి సంజయ్‌ని అడిగితే తెలుస్తుందని వ్యాఖ్య

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు బీఆర్ఎస్ ఎంతో అన్యాయం చేసిందని, తెలంగాణ ద్రోహి కేసీఆర్ అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నష్టపోవడంలో కేసీఆర్ మొదటి ముద్దాయి అన్నారు. తెలంగాణ వాదానికి, కేసీఆర్‌కు ఏమాత్రం సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ మోసం చేసిందన్నా తెలుగుదేశం మోసం చేసిందన్నా అందులో కేసీఆర్ కూడా ఉంటారన్నారు. సోనియా గాంధీ సభలో డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. మేం ఏం చేస్తామో త్వరలో చెబుతామన్నారు. మంత్రి కేటీఆర్‌పై కూడా రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాధికి,

మిగతా 6లో

## మందుల పేర్లు
# స్పష్టంగా రాయాలి

- ఔషధాల విషయంలో కేంద్రం కీలక నిబంధనలు
- మెడిసిన్ పేర్లు స్పష్టంగా రాయాలని సూచన
- జనరిక్ మెడిసిన్ రాయకపోతే డాక్టర్లపై వేటు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుత జీవన విధానంలో చాలామందికి ఏదో ఒక ఆరోగ్య సమస్య ఉంటోంది. దీంతో ప్రతీ ఒక్కరు డాక్టర్ల వద్దకు వెళ్తున్నారు. వారి రాసిన మందులను వేసుకుంటూనే

మిగతా 6లో

## జగన్ డిజిటల్ సంతకాలు
# దుర్వినియోగం

### - ఏపీ సీఎంవోలో ఐదుగురు అరెస్ట్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ముఖ్యమంత్రి డిజిటల్ సంతకాలను సీఎంకు తెలియకుండా దుర్వినియోగం చేసిన కేసులో సీఐడీ ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను సైబర్ క్రైమ్ సీఐడి ఎస్పీ హర్ష వర్ధన్ రాజు వెల్లడించారు. కొందరు కార్యదర్శుల డిజిటల్ సంతకాలను దుర్వినియోగం చేసి 'సీఎం పిటిషన్‌లు జారీ చేసినట్లు తెలిపారు. ఒక్కో ఫైల్‌కు ?30 వేల నుంచి ?50 వేల వరకూ వసూలు చేశారన్నారు. ఏప్రిల్ నుంచి 3 నెలలలో 66 సీఎంపీలు జారీ చేసిన నిందితులు మొత్తం ?15 లక్షల వరకూ నిందితులు వసూలు

మిగతా 6లో

# చిరుత దాడిలో లక్షిత మృతి

- లక్షిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా
- ప్రకటించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి (ప్రశ్న న్యూస్) తిరుమలలో చిరుత దాడిలో మృతి చెందిన నెల్లూరు జిల్లాకు చెందిన ఆరేళ్ల చిన్నారి లక్షిత కుటుంబానికి టీటీడీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నారు. టీటీడీ తరఫున రూ.5 లక్షలు అందించనుండగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ రూ.5 లక్షలు ఇవ్వనుంది. మొత్తం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను చిన్నారి కుటుంబానికి ఇవ్వనున్నట్లు టీటీడీ తెలిపింది. లక్షిత ఘటనపై స్పందించేందుకు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి మీడియా సమావేశం

మిగతా 6లో

# పాక్, చైనాలకు ఇక చుక్కలే

- సరిహద్దుల్లో పాక్, చైనాల నుంచి ముప్పు
- శ్రీనగర్ ఎయిర్ బేస్‌లో ప్రస్తుతం మిగ్-21
- గల్వాన్ ఘర్షణల తర్వాత మిగ్-29తో గస్తీ



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** సరిహద్దుల్లో పాకిస్థాన్, చైనాల నుంచి ఎదురయ్యే సవాళ్లను తిప్పికొట్టడానికి శ్రీనగర్ ఎయిర్ బేస్‌లో అప్‌గ్రేడ్ చేసిన మిగ్-29 ఫైటర్ జెట్‌ల స్క్వాడ్రన్లను భారత్ మోహరించింది. 'డిఫెండర్ ఆఫ్ ది నార్త్'గా గుర్తింపు పొందిన ట్రైడెంట్స్ స్క్వాడ్రన్ సాంప్రదాయకంగా పాకిస్థాన్ నుంచి వచ్చే ప్రమాదాలను నివారించే శ్రీనగర్ వైమానిక స్థావరంలోని మిగ్-21 స్క్వాడ్రన్ స్థానంలో వీటిని ప్రవేశపెట్టారు. 'కశ్మీర్ లోయ మధ్యలో శ్రీనగర్ ఉంది, మైదానాల కంటే

మిగతా 6లో

# పథకాల కోసం లక్షల్లో దరఖాస్తులు

## - ఓటర్లతో బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోందా.?

- పథకాల లబ్దిదారులతో కేసీఆర్ రాజకీయం చేస్తున్నారా ?
- దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఎన్నికల్లోపు సాయం చేయగలరా ?
- మళ్లీ గెలవగానే ఇస్తామని ఎన్నికలకు వెళ్తే ఓటర్ల రియాక్షన్ ఎలా ఉంటుంది ?



మిగతా 6లో

# దండుపాళ్యం బ్యాచ్‌లా వాలంటీర్ల వ్యవస్థ



- వాలంటీర్లపై పవన్ సంచలన వ్యాఖ్యలు
- దండుపాళ్యం బ్యాచ్‌తో పోల్చిన జనసేనాని
- గొంతులు కోస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గొంతులు కోసే దండుపాళ్యం బ్యాచ్‌కు, వాలంటీర్లకు తేడా లేదని ఘాటుగా స్పందించారు. ఇళ్లల్లో చొరబడి వాలంటీర్లు గొంతులు కోస్తున్నారని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. వాలంటీర్ ఉద్యోగానికి పోలీస్ వెరిఫికేషన్ ఎందుకు తీసుకోవట్లేదని

మిగతా 6లో

ప్రజాప్రశ్న
హైదరాబాద్, ఆదివారం 13, ఆగస్టు 2023

## అస్తికోసం అన్నపై పెట్రోల్ పోసి

# నిప్పంటించిన తమ్ముడు...!!

**- తమ్ముడి వెనుక తల్లి హస్తం ఉందంటున్న మృతుడి భార్య లావణ్య**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం ఆస్తి విషయంలో అన్నదమ్ములకు గొడవ కావడంతో అన్న పై తమ్ముడు పెట్రోల్ పోసి నిప్పటించాడు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున కొల్చారం మండలం అప్పాజీపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి లక్ష్మీ, శంకరయ్య దంపతులకు ముగ్గురు కుమారులు ప్రవీణ్, ప్రశాంత్, అశోక్‌లు ఉన్నారు. తండ్రి శంకరయ్య గత 20 ఏళ్ల క్రితం చనిపోయాడు. ప్రశాంత్‌ను చిన్నతనంలోనే గ్రామంలోని చింతల రాములు ఇంటికి ఇల్లరికం పంపారు. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులు గా నియమిస్తున్న దాంట్లో ప్రశాంత్ భార్యకు సైతం ఉద్యోగవకాశం లభించింది. అయినప్పటికీ ప్రశాంత్ తన అన్న ఆస్తి పై కన్నేశాడు. ఇల్లరికం వెళ్లిన ప్రశాంత్ గత కొన్ని రోజులుగా ఆస్తి విషయంలో తన అన్న ప్రవీణ్, తమ్ముడు అశోక్‌లతో నిత్యం గొడవ పడుతున్నాడు. తనకు ఆస్తిలో వాటా కావాలని తరచూ గొడవలు చేసేవాడు. దీంతో శంకరయ్య భార్య లక్ష్మి ముగ్గురు కుమారులు ఆస్తిలో వాటా పంచుకోవాలని తెలిపింది. వాటా ఇవ్వకపోతే అన్న ప్రవీణ్‌ను చంపుతానని గతంలోనే చెప్పడంతో తల్లి మాటలు విన్న ప్రశాంత్ అందరూ నిద్రిస్తున్న క్రమంలో పెట్రోల్ తీసుకువచ్చి ప్రవీణ్ పై పోసి తగలబెట్టాడు. దీంతో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు ప్రవీణ్ ను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్ఐ మహమ్మద్ గౌస్ లు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా పూర్తిస్థాయి ఆధారాలను సేకరించారు. అంతకుముందే నిందితుడు కొల్చారం పోలీస్ స్టేషన్ లో పోలీసుల ముందు లొంగిపోయాడు. నిందితుడిని రిమాండ్ చేయకుండా కేసును ఆలస్యం చేయడం వెనుక మతుబు ఏంటని పలువురు అనుమానిస్తున్నారు. నిందితుడి తోపాటు అతనికి సహకరించిన తల్లి లక్ష్మీ ని తక్షణమే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని క్షతగాత్రుని భార్య లావణ్య కోరారు. ఆమె ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే మదన్ రెడ్డిని సన్మానించిన. వడ్డెర సంఘం నాయకులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డిని వడ్డెర కులం సర్వే నెంబర్ 731 లో 2 స్థలం కావాలని కోరగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం తో ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి స్థానిక కౌన్సిలర్ అశోక్ గౌడ్ కి శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన వడ్డెర సంఘం నాయకులు వడ్డెర సంఘం తరపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు శివరాత్రి రాములు , శివరాత్రి శ్రీనివాస్, బాషయ్య , ఆంజనేయులు తదితరులు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు .

## అధికారుల అలసత్వానికి నిదర్శనం చందానగర్ మారుతీ మాల్ లో అగ్ని ప్రమాదం

**- జనసేన పార్టీ ఇంచార్జ్ మాధవరెడ్డి**




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శనివారం తెల్లవారు జామున చందానగర్ సమీపంలోని తపాడియా మారుతీ మాల్ లో ఫైర్ ఆక్సిడెంట్ జరగడం విచారకరమన్నారు జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జ్ డాక్టర్ మాధవరెడ్డి ఈ మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ చందానగర్ లోని "తపాడియా మారుతీ మాల్ లో అగ్రిప్రమాదం జరగటం నిజంగా భాధాకరమని,ఆవేదన వ్యక్తం చేసారు.అదృష్టవశాత్తు సమయానికి మాల్ లో ప్రజలు లేక పోవటం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు.అగ్ని మాపక సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరి మంటలను ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారని వారి సమయస్ఫూర్తిగా అభినందనలు అన్నారు. అయితే ఈ సంఘటనను పూర్తిగా విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, షార్ట్ సర్క్యూట్ కారణమా లేక నాసి రకం విద్యుత్ పరికరాలు వాడటం కారణమా అని అధికారులు విచారణ జరపాలని,ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు.ఒక వేళ షార్ట్ సర్క్యూట్ కాకుండా మాల్ యాజమాన్యం యొక్క నాణ్యత లేని నాసిరకం పరికరాల వల్ల కానీ, అనుమతులు మంజూరు చేసిన అధికారుల చేసి వాటం కారణంగా జరిగినట్లయితే ఆయా మాల్ యాజమాన్యంపై, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సైతం అనుమతులు మంజూరు చేసే విషయంలో ఫైర్ సేఫ్టీ, అన్ని రకాల పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేసి తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సంస్కృతి కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీ థియేటర్ లో అమెరికా నుండి వచ్చిన ప్రవాస భారతీయ కళాకారులు కౌశిక నవలే,ఆశిక నవలే,కూచిపూడి నృత్యం ప్రదర్శనలో రుక్మిణి ప్రవేశ దరువు,వసంత జతీశ్వరం, ఒకపరి కోకపరి అంశాలను ప్రదర్శించిన నేర్పించారు. ప్రముఖ కూచిపూడి నాట్య గురువు ప్రతిభా రాజ్ గౌడ్ శిక్ష బృందం ఆనంద నర్తన గణపతి మహేశ్వరి మహాకాళి జాతీశ్వరం భో శంభో, దశావతారం,రామాయణ శబ్దమ్,అంశాలను సంజన నేహా కీర్తన పూజ వర్షిని ఉదయ్ కుమార్ ల ప్రదర్శనలు అభ్యంతం అలరించాయి.

# గర్జించిన తెలంగాణ - కదంతొక్కిన కాషాయ దళం

**- అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి**
**- కట్టిందే అరకొర ఇళ్లు అవి కూడా శిథిలావస్థకు చేరుకున్న వైనం**
**- అర్హులైన వారికి ఇవ్వకుండా చోద్యం చూస్తున్న ప్రభుత్వం**
**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్ళి ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఏదో అన్ని ఇచ్చాం అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు,2014 ,2018 ఎన్నికలలో పేద వాళ్లకు కొడుకు వస్తే ఎక్కడ ఉండాలి, అల్లుడు వస్తే ఎక్కడ ఉండాలి అని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తా అని ఆశ చూపి ఓట్లు వేయించుకున్నారు, అప్లికేషన్లు లక్షల్లో వస్తే కట్టింది అరకొరే, అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నా ఇంతవరకు ఇవ్వలేదు , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, ఆంజనేయులు సాగర్,మధు యాదవ్, లక్ష్మణ్, సీత రామరాజు, గణేష్, భరత్, అజిత్, రమేష్, చెన్నయ్య, కృష్ణ ,గోవర్ధన్ రెడ్డి, మన్యం కొండా సాగర్,చంద్ర మౌళి, శ్రీనివాస్ యాదవ్, అశోక్, రవి , మఖన్ సింగ్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్,జగదీష్,అంభు, నరేష్, వంశీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ మారుతీ మాల్‌లో మంటలు

**- జెపి సినిమాస్ 3 స్క్రీన్లలో దట్టమైన పొగ**
**- ఇటీవలే ప్రారంభమైన తపాడియా మారుతి మాల్**
**- తెల్లారుజామున అగ్ని ప్రమాదం**
**- 5వ అంతస్తు వరకు వ్యాపించిన దట్టమైన పొగలలు**
**- సకాలంలో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చిన డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది**
**- భారీ ఆస్తి నష్టం.. ఇంకా వివరాలు తెలియాల్సి ఉందని అధికారుల వెల్లడి**
**- పరిస్థితిని సమీక్షిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి కార్తీక్**





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రమాదవశాత్తు ఓ మాల్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన చందానగర్ సమీపంలో చోటు చేసుకున్నది. శనివారం తెల్లారుజామున జాతీయ రహదారికి అనుకొని ఉన్న తపాడియా మారుతిమాల్ లో ఉదయం 6 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఒక్కసారిగా మంటలు చెలరేగటంతో దట్టమైన పొగలు అలుముకొన్నాయి. 5వ అంతస్తు వరకు మంటలు వ్యాపించడంతో మల్టీ ప్లెక్స్ సినిమా హాల్ లోని ఐదు స్క్రీన్ లలో మూడింటిలో ధట్టమైన పొగలో అలుముకుంది. వెంటనే డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో అక్కడికి చేరుకొని మంటలు వేరే అంతస్తులోకి వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు. మాల్ లో మంటలు ఎందుకు చెలరేగాయో.. షార్ట్ సర్క్యూట్ కారణమా.. ఇంకేదైనా ఉంటుందా అనేది తెలియాల్సి ఉంది. భారీ ఆస్తి నష్టం కలిగినట్లు తేలుతున్నది.

## పోరాటం మాది, ప్రచారం మీదా సియన్టీ అభివృద్ధి బిఆరెఎస్‌దిజెఎంఆర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది వీరులను పరిచయం చేసిన గడ్డ.ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవడం లో అలుపెరుగని పోరాటం చేసిన ఘనుడు సిఎం కేసిఆర్.ఉద్యమం,పోరాటాలకు బిఆరెఎస్ ప్రతి కార్యకర్త నుంచి నేతల వరకువారి రక్తంలోనే ఉంటుంది అనిసికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి విలేకరులసమావేశంలో తెలిపారు.గత ఎనిమిది ఏళ్లుగా నిరంతర కేంద్ర రక్షణ శాఖ తో పోరాడుతుంది ఐటి, మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్.ఏడేళ్ల క్రితమే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర రక్షణ శాఖ కి వందల సంఖ్యలో లేఖలు ద్వారా స్థానిక సమస్యలు పట్లవిషయాన్ని తెలియజేసిన సందర్భాలు కోకొల్లలు .గతంలో రక్షణ శాఖ అనుకూలంగా ఉంటే భూ బదలాయింపు కిందా నష్టపరిహారం చెల్లిస్తాం అన్నకూడా ముందుకు రాకపోవడం దురదృష్టకరం అన్నారు కేటిఆర్.అదిగాక స్థానిక బిఆరెఎస్ సినియర్ నాయకులు, మాజీ బోర్డు సభ్యులు సిఇఓ స్థాయి నుంచి డిజి వరకు కలిసి మెమొరాండం అందజేసిన దాఖలాలు లేకపోలేవని జక్కుల మహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.ఇలా స్థానిక బిఆరెఎస్ నాయకులు పోరాట ఫలితమే నేడు రక్షణ శాఖ స్కై వేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.అంతే గానీ బిజెపి నాయకులు ఏరోజు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి పై పోరాటం చేసిన దాఖలాలు లేవు.అంతెందుకు రక్షణ శాఖ నుంచి రావాల్సిన సర్వీస్ చార్జీల విషయం లో కూడా కేంద్ర మంత్రులు తోమాట్లాడిన సందర్భాలు ఉన్నాయా ? ఇప్పటికిప్పుడు మొన్నీమధ్య బోర్డు సమావేశంలో కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రజానీకం స్థానిక జిహెచ్ఎంసి లో విలీనం పై సుముఖంగా లేరని అనడం నిజంగా దురదృష్టకరం అని పేర్కొన్నారు జెఎంఆర్.దేశంలో ఉన్న అరవై ఒకటి కంటోన్మెంట్లు దశల వారీగా స్థానిక మున్సిపాలిటీ లో విలీనం అవుతున్న విషయం గుర్తు చేస్తూ,అది కేవలం కేటిఆర్ వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.గతంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ నిర్మలా కుమారి ని కలిసి" ఫ్లై ఓవర్,స్కై వేలకు"మెట్రో "లకు అనుమతులు మంజూరు చేయాలని లేఖ కూడా అందజేసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.దక్షణ, పడమర వైపు అభివృద్ధి దూసుకుపోతున్నాది, అదేవిధంగా ఉత్తరం వైపు కూడా అదేవిధంగా అభివృద్ధి జరగాలని గతంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న, మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు ఆధ్వర్యంలో రక్షణ శాఖ అధికారులను కలవడం జరిగింది.అలాగే 158 ఎకరాల భూమి కావాలని విజ్ఞప్తి చేసినట్లు కూడా గుర్తు చేశారు జెఎంఆర్.ప్రస్తుతం సుచిత్ర నుంచి ప్యారడైజ్ వరకు ప్రయాణ సమయం సుమారు గంటసేపు పడుతుం ది.అలాగే జెబిఎస్ నుంచిహకుంపేట వరకు గంటన్నరపాటు సమయం వృదా అవుతుంది అన్నారు

అదిగాకఇరుకు రోడ్లు కారణంగా రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణా లు కోల్పోయారు.గతంలో ఆంధ్ర సబేరియా ఏఓసి సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజ రైన రక్షణ శాఖ మంత్రి పారికర్ కి కూడా తెలంగాణ ఐట, మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్ మంత్రి తో ఐదు నిమిషాలు సమావేశం అయ్యి సికింద్రా బాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధి లో ఉన్న ప్రజలు ఏవిధంగా ఇబ్బందులకు గురి అవుతు న్నారో వివరించారు.ఇంత పెద్ద ఎత్తున పోరాటం చేస్తేనే నేడు అనుమతులు మంజూరు అయ్యాయి.కానీ స్థానిక సివిల్ మెంబర్ రామకృష్ణ మాత్రం బిజెపి ప్రజలను దృష్టిలో పెట్టు కొని పిఎం నరేంద్ర మోడీ,రక్షణ శాఖ మంత్రి అనుమతులు జారీ చేసినట్లు చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు.బిఆర్ఎస్ పోరాటం చేస్తే,మీ నాయకులకు పాలాభిషేకం చేయడం సరికా దని జక్కుల మహేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.అలాగే స్థానిక వికాస్ మంచ్ ఆధ్వర్యంలో కూడా పలు పోరాట కారిక్రమాలు జరిగిన విషయాలు గుర్తు చేస్తూ వారి పాత్ర కూడా ఎంతో దోహద పడింది. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు లోక్ నాథ్, పాండు యాదవ్, నళిని కిరణ్, అనితా ప్రభాకర్ విజయ్,సురేష్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి కేహెచ్‌ఆర్ రూ. లక్ష విరాళం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి హోమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపంను శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల విరాళం చెక్కును మండప నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. అనంతరం కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రజలకు ఏ సమస్య ఉన్నా తాము ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి హోమ్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సరైన పోషకాహారం అందేలా చూడాలి

**- డాక్టర్ ఎం.ఎస్ రాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) చాలామంది పిల్లలు పోషకాహారం లోపంతో బాధపడుతున్నారని, పిల్లలకు మంచి పోషక విలువలు గల ఆహార పదార్థాలు అందించేలా తల్లిదండ్రులు శ్రద్ధవహించాలని ప్రగతి క్లినిక్ వైద్యులు ఎం.ఎస్ రాజు తెలిపారు. శనివారం ప్రగతినగర్‌లోని 'సిగ్నేచర్ కిడ్స్', ప్రి స్కూల్, డే కేర్ సెంటర్‌లోని పిల్లలకు ప్రగతిక్లినిక్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం.ఎస్ రాజు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ పరీక్షలతో పాటు కళ్లు, ముక్కు, చెవి, గొంతు సంబంధిత సమస్యలు, రక్తహీనత, పోషకాహార లేమి వంటి సమస్యల పట్ల పిల్లలను పరీక్షించి తగిన సూచనలు చేశారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి మంచి పోషక విలువలు గల ఆహార పదార్థాలు అందేలా చూడాలని, ఈ విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించగా, పాఠశాల ప్రిన్సిపల్ అహల్య యార్లగడ్డతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సమరయోధుడు బత్తిన మోగిలయ్య గౌడ్ వర్ధంతి




**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** సమరయోధుడు బత్తిన మోగిలయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అమీర్ పెట్ లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ జెండా కోసం, దేశ గౌరవం కోసం రజాకార్లతో వీరోచితంగా పోరాటం జరిపిన యోధుడు బత్తిన మోగిలయ్య గౌడ్ ని, దాదాపు 200 వందల మంది రజాకార్ల సైన్యంతో పోరాడి పదుల సంఖ్యలో రజాకార్లను మట్టుబెట్టి చివరికి రజాకార్ల కత్తి పోట్లకు బలైన యోధుడు అని అన్నారు. వారి పోరాటం నాడు ఎందరో మంది యోధులకు స్ఫూర్తినిచ్చిందని, తెలంగాణ చరిత్రపై బత్తిని మోగిలయ్య గౌడ్ ఒక మరువలేని జ్ఞాపకం గా నిలిచారని పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఆజాదిక అమృత మహోత్సవంలో వారిని కేంద్రం గుర్తించి నివాళులు అర్పించడం గొప్ప విషయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బూమ్‌రాంగ్ అయిన అవిశ్వాసం...

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్ని వేడెక్కించింది మణిపూర్ హింసాకాండ. రాష్ట్రం తగలబడిపోతుంటే మోదీ సర్కార్ ఏం చేస్తోంది అని నినదించాయి విపక్షాలు. అంతే కాదు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మోదీ పార్లమెంట్‌కి వచ్చి మణిపూర్‌పై మాట్లాడాలని డిమాండ్ చేశాయి. సంఖ్యాపరంగా చూస్తే ఈ తీర్మానంతో ఔఆంకి వచ్చిన నష్టమేమీ లేదు. ఎలాగో ఇది వీగిపోతుందని విపక్షాలకూ తెలుసు. కానీ...మణిపూర్‌లో హింసకు మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని చెప్పేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించింది. దీనిపై చర్చ ముగిసింది. తీర్మానమూ వీగిపోయింది. ఇంతకీ ఈ అవిశ్వాస తీర్మానంతో విపక్షాలు ఏం సాధించాయన్నదే అసలు ప్రశ్న. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం తిరిగి రావడం, ఆయన సభలో రీ ఎంట్రీ ఇవ్వడంతోనే చాలా ఆసక్తికరంగా మారాయి ఈ సెషన్స్. రాహుల్ ఏం మాట్లాడతారు..? అని అంతా ఎదురు చూశారు. అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువగానే రాహుల్ మాట్లాడారు. కాస్త దూకుడు కూడా పెంచారు. కాకపోతే...ఆ దూకుడు తమకే నష్టం చేస్తుందని ఊహించలేకపోయారు. మణిపూర్‌తో భరత మాతను హత్య చేశారని చేసిన వ్యాఖ్యలు...బీజేపీకి వెయ్యేనుగుల బలాన్నిచ్చింది. సహజంగానే జాతీయ వాదాన్ని వినిపించే కాషాయ పార్టీకి ఈ కామెంట్స్ ఇంకా ప్లస్ అయ్యాయి. ఇంకా చెప్పాలంటే...విపక్షాల్లోనే రాహుల్ వ్యాఖ్యలపై కాస్త చర్చ జరిగినట్టు సమాచారం. "నోరు జారారేమో" అని అంతర్గతంగా చర్చించుకున్నట్టూ తెలుస్తోంది. కానీ...రాహుల్ పార్లమెంట్‌లోనే కాదు. రాజస్థాన్‌లోని ఓ సభకు వెళ్లినప్పుడూ అవే వ్యాఖ్యల్ని రిపీట్ చేశారు. ఇది మోదీ సర్కార్‌పై మిజైల్‌లా పని చేస్తుందనుకున్నా..ఆ మిజైల్ రివర్స్ అయ్యి కాంగ్రెస్ వైపే దూసుకొచ్చింది."అవిశ్వాస తీర్మానం మాకు కలిసొచ్చింది" అని ప్రధాని మోదీ ఇచ్చిన స్టేట్‌మెంట్ చిన్నదేమీ కాదు. విపక్షాలకు చురకలు అంటిస్తూనే దేశ ప్రజలు తమకు పూర్తి మద్దతునిస్తున్నారని తేల్చి చెప్పారు. అవిశ్వాసం ప్రవేశపెట్టిన ప్రతిసారీ తాము గెలుస్తున్నామని చెప్పి సెంటిమెంటల్‌గానూ దెబ్బ తీశారు మోదీ. నల్లదుస్తులు వేసుకుని వచ్చి దిష్టి తీశారని సెటైర్లు వేశారు. పొమ్మనకుండా పొగ పెట్టడం అంటారే...అలా అన్నమాట. విపక్ష కూటమి ఎంపీలు వాకౌట్ చేసేంత వరకూ టార్గెట్ చేసి...ఆ తరవాత మణిపూర్‌పై మాట్లాడారు ప్రధాని.

ఇది చాలా స్ట్రాటెజిక్‌గా చేశారేమో అనిపిస్తోంది. మణిపూర్ గురించి మాట్లాడింది అరగంటే. కానీ అంతకు ముందు దాదాపు గంటకుపైగా కాంగ్రెస్‌ని, విపక్షాలను టార్గెట్ చేస్తూ మాట్లాడారు. అసలు అవిశ్వాస తీర్మానం దేని గురించైతే పెట్టారో అదే పక్కకు పోయింది. కాంగ్రెస్ కుంభకోణాలన్నీ ఏకరవు పెట్టారు. "ఇదీ ఆ పార్టీ రిపోర్ట్ కార్డ్" అని సెటైర్ల మీద సెటైర్లు వేశారు. దీంతో ఒక్కసారిగా విపక్ష కూటమి అంతా సెల్ఫ్ డిఫెన్స్‌లో పడిపోయింది. కాంగ్రెస్ అయితే మరీను. రాహుల్ గాంధీ కాసేపటి వరకూ ఉన్నప్పటికీ ఆ తరవాత సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్‌డీఏకి ఎదురెళ్లడానికి కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక పార్టీలను కూడగడుతోంది. ఈ కూటమికి పునాది కాంగ్రెస్ అని అందరికీ తెలిసిన విషయమే. అందుకే...ఆ పునాదినే కదిలించారు ప్రధాని మోదీ. యూపీఏకి అంతిమ సంస్కారం చేశారని సెటైర్లు వేయడమూ అందులో భాగమే. పైగా...అవినీతి పార్టీలన్నీ కలిసి ఎ.ఔ.ఆ.ఎ.ం అని పేరు పెట్టుకుని ఇండియాని ముక్కలు చేశారని మరోసారి జాతీయవాద అస్త్రాన్ని ప్రయోగించారు. రెండు ఎలు తగిలించుకున్నంత మాత్రాన సరిపోతుందా అని చురకలు అంటించారు. సింపుల్‌గా చెప్పాలంటే విపక్షాలకు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు ప్రధాని. మోదీ సర్కార్‌పై తమ చివరి అస్త్రం ఇదే అని చెప్పుకున్నా..అవిశ్వాస తీర్మానంతో ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమికి ఎదురు దెబ్బే తగిలిందన్నది కాదనలేని నిజం

# ఆచరించు అద్భుతాలు జరుగుతాయి



ఓ శిల్పి బండరాయిని అందమైన శిల్పంలా మలచడానికి సమయం కావాలి.
ఓ గొంగలిపురుగు అందమైన సీతాకోక చిలుకలా రూపాంతరం చెందడానికి సమయం, సహనం రెండూ కావాలి.
అలాగే.. జీవితంలో వినే సహనం లేనివారు అర్ధజ్ఞాని గానే మిగిలిపోతారు.
ఎక్కడైతే వినే సహనం, వేచి ఉండే ఓర్పు ఉంటాయో, అక్కడ కచ్చితంగా మంచి భావనలు నిత్య సత్యాలుగా భాసిస్తాయి.
అవి సహన సాధనకు సహజ ఉత్ప్రేరకాలుగా మారి నువ్వు సాధించబోయే లక్ష్యానికి దిశానిర్దేశం చేసి నిన్ను విజయం ముంగిట్లో నిలబెడుతుంది కానీ దానికి కావాల్సింది కొద్దిగా ఓపిక నీకున్న పట్టుదల.

# పుణ్యపుడమిపై పన్నిద్దరాళ్వారులు



'ఆళ్వారు' అంటే, రక్షకుడు, భగవంతుని దూత, యోగి, పరమయోగి, భక్తి జ్ఞానమనే సాగరంలో మునిగి తేలినవారని అర్థాలున్నాయి. ఆళ్వార్ల పరంపరలో మొట్టమొదటిగా అవతరించిన ఆళ్వార్లు పొయ్గై ఆళ్వారు. తరువాత పుదత్తాళ్వారు, పేయాళ్వార్లు జన్మించి శ్రీ మహావిష్ణువును ఆరాధించి, తమ సంకీర్తనల(పాశురాలు) ద్వారా వైష్ణవ సాంప్రదాయనికి ప్రాచుర్యం కలిగించి ముందు తరాలకి ఆధ్యాత్మిక బాటనిపరిచి తరించిన మహనీయులు. ఈ ముగ్గురూ ముదలాళ్వారులు(మొదటి ఆళ్వారులు)గా ప్రసిద్ధికెక్కారు. మొత్తం పన్నెండుమంది ఆళ్వార్లు ఈ నేలపై జన్మించి విష్ణుభక్తితో తాము తరించి, జనులని తరింపచేసారు. వీరినే పన్నిద్దరాళ్వారులంటారు. వీరిలో ఆండాళ్ తల్లి మాత్రమే స్త్రీమూర్తి, మిగిలిన పదిన్నొక్క ఆళ్వార్లూ పురుష యోగులు కావడం విశేషం. అయితే మొత్తం పన్నెండుమంది ఆళ్వార్లూ క్రీ.శ.719–836 సంవత్సరాల మధ్య జన్మించిన వారే అని చరిత్రకారుల వాదన. ఈ లెక్కప్రకారం మొదలాళ్వారులు ముగ్గురూ క్రీ.శ.719లో జన్మించినవారిగా భావించవచ్చు. భగవంతుడి లీలలు ఎంత విచిత్రమో చూడండి. మొదలాళ్వారులైన పొయ్గై ఆళ్వారు, పుదత్తాళ్వారు, పేయాళ్వారు ముగ్గురూ ఒక్కొక్కరోజు తేడాతో ఈ ధరిత్రిపై ద్రవిడ దేశాన వేర్వేరు ప్రాంతాల్లో తన దూతలుగా జన్మింపజేయడం ఆ పరమాత్ముడి లీలకాకా మరేమిటి? ఈ మొదలాళ్వారులని యోగిత్రయం అని కూడా పిలుస్తారు. ఆళ్వార్లలో మొట్టమొదటి వారైన పొయ్గై ఆళ్వారు మహావిష్ణువు పాంచజన్యం ఆంశంతో కంచీపురంలో వుండే ఓ దివ్యసరోవరంలో కాంచన పద్మనుండి ఉద్భవించారు. వీరికి సరోయోగి, కాసారయోగి అనే పేర్లు కూడా వున్నాయి. విష్వక్సేనులంతటి వారితో పంచసంస్కారాలు చేయించుకున్నారు. ఆ శ్రీమన్నారాయణుడే, వెంకటాద్రిపై కొలువున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుడనీ, ఈతనిని ధ్యానించినంత మాత్రానే అందరిని కరుణిస్తాడని ఆ శ్రీవారిని మంగళాశాసనం చేసారు.రెండవ ఆళ్వారులైన పూదత్తాళ్వారు లేక భూతయోగి శ్రీ మహావిష్ణువు కౌముదీ ఆంశంతో పొయ్గై ఆళ్వారు పుట్టిన మరుసటి రోజు మహాబలిపురంలో జీవంతి పువ్వు నుండి పుట్టారు. వీరు బ్రహ్మముద్ర గల దివ్యయోగులు. ఈతడు తిరుమల శ్రీవేంకటేశ్వరుణ్ణి పదకొండు పాశురాలతో మంగళాశాసనం చేసారు. శ్రీ మహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడుగా అవతరించి, రావణాసురుడిని వధించిన ఆ మహాత్ముడే కలియుగాన శేషాచలంలో శ్రీవేంకటేశ్వరునిగా నీరాజనాలు అందుకుంటున్నారని కీర్తించారు.ఇక యోగిత్రయంలో మూడవవాడైన పేయాళ్వారు శ్రీమహావిష్ణువు ఖడ్గాంశంతో జన్మించారు. వీరు పూదత్తాళ్వారు పుట్టిన మరుసటిరోజే జన్మించడం విశేషం. వీరు చెన్నపట్నం శెల్వకేశవస్వామి ఆలయంలో మణికైరవ తీర్థం (బావి)లో ఎర్రకలువ నుండి పుట్టారు. పేయ్ అంటే పిచ్చి, భ్రమలాంటి అర్థాలున్నాయి. నిత్యం భగవన్నామ స్మరణలో తనని తాను మరచిపోయి సామాన్య మానవులకి భిన్నంగా ప్రవర్తించటంతో వీరికి ఆ పేరు వచ్చింది. ఇతడిని మహాయోగి అని కూడా పిలిచేవారు. ఆదివరాహ క్షేత్రమైన తిరుమలలో వున్న వరాహ నరసింహస్వామిని ఈతడు పదిపాశురాలతో మంగళాశాసనం చేసారు.

అందులో ముఖ్యమైనది– 'మదపుటేనుగులు తమలో తాము పోరాడుతూ, తళ తళ మెరిసే రాళ్ళలో ప్రతిబింబించే తమ రూపాలని చూసుకుని వేరే ఏనుగులని భ్రమిస్తూ తమ దంతాలలోని ముత్యాలని ఆ వెంకటాద్రిపై కురిపిస్తుంటాయి. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువు వరహునిగా తన కొమ్ములతో సముద్రం నుండి భూమిని కాపాడిన ఆ శ్రీహరే నేటి పవిత్రమైన ఈ వెంకటాద్రిపై కొలువున్న ఈ 'వరాహుడంటూ' కీర్తించారు.ఈ ఆళ్వార్లు ముగ్గురూ విష్ణుభక్తులై, ద్రావిడ దేశంలో వైష్ణవ క్షేత్రాలని సందర్శిస్తూ దేశ సంచారం చేసేవారు. పోయ్గై ఆళ్వారు విష్ణువుని నూరు పాశురాలతో కీర్తించిన ప్రబంధమే ముదల్ తిరువన్దాది. పూదత్తాళ్వారు నూరు పాశురాలతో కీర్తించిన ప్రబంధం ఇరణ్ణాం తిరువన్దాది, పేయాళ్వారు వంద పాశురాలతో కీర్తించిన ప్రబంధం కమున్ణాం తిరువన్దాది అనే పేర్లతో ద్రావిడనాట ప్రసిద్ధికెక్కాయి. పన్నిద్దరు ఆళ్వారుల మొత్తం 24 దివ్య ప్రబంధాలు, శ్రీ రామానుజుల నూత్తందాది ప్రబంధంతో కలిపి మొత్తం 25 దివ్య ప్రబంధాలని నాలాయిర దివ్య ప్రబంధంగా ద్రవిడనాట ప్రసిద్ధికెక్కాయి. ఈ నాలాయిర ప్రబంధంలో మొత్తం నాలుగువేల పైచిలుకు పాశురాలుండటం గమనార్హం. 'భగవద్గుణంగళిల్ ఆళంగార్ పట్టవరగళ్ ఆళ్వార్ గళ్' అని వైష్ణవ ఆచార్యుల నిర్వచనం. భగవంతుని సుగుణాలని నిత్యం అనుభవిస్తూ తన్మయం చెందేవారే ఆళ్వారులు. వైష్ణవ వ్మాయం ఈ మొదలళ్వార్లతో ప్రారంభింపబడి ద్రవిడనాట మిక్కిలి ప్రసిద్ధికెక్కింది. ఆ తరువాత జన్మించిన తొమ్మిది మంది ఆళ్వారులేగాక సాక్షాత్ శ్రీమద్రామానుజాచార్యులు కూడా తమ విశిష్టాద్వైతంతో మొత్తం భారతదేశంలో వైష్ణవమతానికి బహుళ ప్రాచుర్యం కలిగించడంలో ముదలళ్వారులు వేసిన భక్తిబాట ఎంతో తోడ్పడింది.

# ఆరోగ్యం..ఆనందం కావాలంటే ఆనాటి ఆటలే బెస్ట్













మనవళ్లు, మనవరాళ్ల ముద్దుముద్దు మాటల్ని చూసి తెగ మురిసిపోతుంటారు అమ్మమ్మలు, తాతయ్యలు. వాళ్లతో ఆడిపాడుతూ మరోసారి బాల్యంలోకి తొంగిచూస్తారు. అడిగిందల్లా కొనిస్తూ, వెరైటీ వంటకాలు తినిపిస్తూ గారాబంగా చూసుకుంటారు. అందుకే సెలవులొస్తే అమ్మమ్మలు, నాన్నమ్మలు దగ్గరికే పరిగెడతారు పిల్లలు. కానీ, ఈమధ్య పిల్లలు స్మార్ట్‌ఫోన్లో పడి గ్రాండ్పేరెంట్స్కి టైం ఇవ్వట్లేదు. అలాంటి పిల్లలకి దగ్గరవ్వాలంటే ఈ ఆటలు బెస్ట్ ఆప్షన్. పిల్లలకి ఆటలే ప్రపంచం..అందుకే వాళ్లకి దగ్గరవడానికి అమ్మమ్మలు తాతయ్యలు వాళ్ల ప్రపంచంలోకి దూరాల్సిందే. ఇలా వాళ్లని గేమ్స్తో ఎంగేజ్ చేస్తే ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటంతో పాటు పిల్లల మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుంది. పెద్దలకి కూడా ఎక్సర్సైజ్ అవుతుంది.ఏదైనా ఇంట్రెస్టింగ్గా అనిపిస్తేనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు. అందుకే పిల్లలతో ఆటలంటే గ్రాండ్ పేరెంట్స్ రొటీన్కి భిన్నంగా ప్లాన్ చేయాలి. అలాగని బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన పనేం లేదు. ఒకప్పటి మన ట్రెడిషనల్ గేమ్స్ని పిల్లలతో ఆడిస్తే చాలు. వామనగుంటలు, చెమ్మ చెక్క, అచ్చెనగిల్లలు, చైన్చైన్, నేలాబండ లాంటి ఆటల్ని పిల్లలకి పరిచయం చేస్తే వాళ్ల చైల్డ్హుడ్ని మెమరబుల్గా మార్చినట్టే.

**వామన గుంటలు :** ఇది ఇద్దరు ఆడే ఆట. పిల్లలకి ఈ ఆట నేర్పడం వల్ల ఐ.క్యూ. లెవల్స్ పెరుగుతాయి. పెద్దలకీ పాత జ్ఞాపకాలన్నీ కళ్లముందుకొస్తాయి. ఈ ఆట కోసం చాక్పీస్తో నేలపై దీర్ఘ చతురస్రాకారంలో ఒక డబ్బా గీయాలి. ఆ డబ్బాకి అడ్డంగా రెండు వరుసలు చేయాలి. దానికి ఒకవైపు ఏడు , మరో వైపు ఏడు గుంటలు గీయాలి. ఇప్పుడు ఒక్కొక్కరూ 49 చింతపిక్కలు లేదా శెనగలు, సీతాఫలం గింజలు



తీసుకోవాలి. ఇద్దరూ ఆ బాక్స్కి చెరోవైపు కూర్చొని వాళ్ల దగ్గరున్న గింజల్ని ఏడుఏడు చొప్పున ఒక్కో బాక్స్లో నింపాలి. ఆ తర్వాత ఆట మొదలుపెట్టే వ్యక్తి తనవైపు డబ్బాల్లో తనకి నచ్చిన గుంటలో గింజలు తీసి మిగిలిన ఒక్కోటి వేస్తూ ఉండాలి. ఆ గింజలన్నీ అయిపోయాక తర్వాత గుంటలో గింజలు తీసి మిగతా వాటిల్లో వేయాలి. అలా రెండోసారి వేస్తున్నప్పుడు ఖాళీ గుంట తగిలితే దాని తర్వాత గుంటలోని గింజలన్నీ తీసుకోవచ్చు. ఇలా ఆడుతూ పోతే చివరిగా ఎవరి దగ్గర ఎక్కువ గింజలు ఉంటే వాళ్లే విన్నర్. వామన గుంటల బోర్డ్ కూడా మార్కెట్లో దొరుకుతుంది.

**చెమ్మ చెక్క :** ఈ ఆట ఆడుతున్నంతసేపు ఉత్సాహం రెట్టింపవుతుంది పిల్లల్లో. ఇల్లంతా సందడిగా మారుతుంది కూడా. ఇద్దరితో మొదలుపెట్టి ఐదారుగురు వరకు ఈ ఆట ఆడొచ్చు. "చెమ్మచెక్క చారడేసి మొగ్గ. అట్లు పోయంగ. ఆరగించంగ" లాంటి పాటలతో మొదలయ్యే ఈ ఆట పిల్లల ఫిజికల్ యాక్టివిటీని పెంచుతుంది. అలాగే డిఫరెంట్ రైమ్స్తో ఆడే ఈ ఆట వల్ల పిల్లల్లో మెమరీ పవర్ కూడా పెరుగుతుంది.

**అచ్చెనగిల్లలు :** ఐదు నున్నటి రాళ్లతో ఆడే ఆట ఇది. దీన్ని జంటలుగా లేదా సింగిల్గా ఆడొచ్చు. ఒక రాయిని పైకి విసిరి కింద రాళ్లని పట్టుకోవాలి. అలా పట్టుకునేటప్పుడు పైకి విసిరిన రాయిని కూడా కింద పడకుండా పట్టుకోవాలి. మొదట ఒకటి , రెండు, మూడు, నాలుగు పట్టుకోవాలి. చివరి దశలో అరచేతిలో రాళ్లు పట్టుకుని పైకి విసరాలి. వెంటనే అరచేతిని బోర్లా తిప్పి, చేతి వేళ్లపై వాటిని ఆపాలి. తిరిగి అరచేత్తో పట్టుకోవాలి. ఎవరెన్ని గిల్లలు ఎక్కువగా పట్టుకుంటే వాళ్లే విన్నర్. ఈ ఆటవల్ల పిల్లల్లో కాన్సన్ట్రేషన్ పెరుగుతుంది. డిజిట్స్ కూడా బాగా గుర్తుపెట్టుకుంటారు.

**నేలాబండ :** ఈ ఆటలో ఎంత ఎక్కువమంది పాల్గొంటే అంత మజా. పంటచెక్కలు వేసి గా ఈ ఆటలో దొంగ ఎవరో డిసైడ్ చేస్తారు. ఆ దొంగని నేల కావాలా? బండ కావాలా? అని అడుగుతారు. దొంగ నేలంటే మిగిలినవాళ్లంతా బండ మీద నిల్చోవాలి. మధ్యమధ్యలో బండపై ఉన్నవాళ్లు దొంగకి ఛాలెంజ్ విసురుతూ నేలపైకి వస్తారు. వాళ్లు తిరిగి బండపైకి వెళ్లేలోగా దొంగ పట్టుకుంటే– చిక్కిన వాళ్లు దొంగవుతారు.

**చైన్చైన్ :** పిల్లల ఫిజికల్ యాక్టివిటీ పెంచాలంటే గ్రాండ్ పేరెంట్స్ ఈ ఆట కచ్చితంగా ఆడించాల్సిందే. ఈ ఆటని ఎంతమందైనా ఆడొచ్చు. ఈ ఆటలో ఒకరిచేతులు మరొకరు పట్టుకుని వరుసగా నిల్చుంటారు అందరూ. వాళ్లలో ఒకరు ఆ చేతుల లింక్ని విడదీసి బయటకి రావాలి. అలా తమ బలాన్ని అంతా ఉపయోగించి ఆ చేతి లింక్ని తప్పించిన వాళ్లు కింగ్ అవుతారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** ధర్పల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ కి చైర్మన్ గా నాగాయ్యోల్ల గంగారెడ్డి ఎన్నికైన సందర్భంగా మీడియా మిత్రులతో శ్రీనరసింహ స్వామి గుడి అభివృద్ధి కొరకు అన్ని రకాలుగా మా సహాయ సహకారాలు అందజేసి ఏది లేదనుకోకుండా అందరం ఐకమత్యంగా ఉండి గుడి అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతనంగా ఎన్నుకున్న ఆలయ కమిటీ చైర్మన్ నాగయ్యోల్ల గంగారెడ్డి, వైస్ చైర్మన్ కచ్చకాయల బాలు, క్యాషియర్ మంచికంటి ప్రశాంత్, సెక్రెటరీ నారాయణ, సలహాదారు రాజు , ఒడ్డేటి కిషన్, దాసరి గంగరాజు, పాలెం మల్లయ్య, మిట్టపల్లి రాజ్ కుమార్, రాజర్ల వామన్, అంకం నరసయ్య , కంచర్ జగదీష్, అయిల రాజు, నాగాపురం గంగాధర్, దకుమ్మరి దంశ యోగి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి కేఎస్సార్ రూ. 50 వేల ఆర్థిక సాయం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** చదువుల్లో రాణిస్తూ ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక స్తోమత లేని ఓ పేద విద్యార్థినికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలిచారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 191 ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉండే మంజుల కూతురు నీలిమ డిప్లొమా పూర్తిచేసింది. పై చదువుల(సీఈసీ) నిమిత్తం ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబం శనివారం కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని వారి నివాసం వద్ద ఆశ్రయించగా స్పందించిన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తనవంతు సహాయంగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని నీలిమకు అందించారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని, భవిష్యత్‌లో నీవు కూడా పేదలకు సహాయం చేయాలని నీలిమను ఆశీర్వదించారు. అనంతరం అడిగిన వెంటనే స్పందించి మంచి మనసుతో ఆర్థిక సాయం అందజేసిన కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి విద్యార్థిని తల్లి మంజుల, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## విశ్వరూప మహాసభ బిజెపి పతనానికే

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద పెంచలయ్య మాదిగ**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ లో జరప తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు జన సమీకరణ నిమిత్తం ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ వద్దెర ఎం ఎస్ పి జిల్లా నాయకులు నరేష్ వద్దెర ముఖ్య అతిధులుగా విచ్చేయగా సూళ్లూరుపేట నియోజకవర్గం లోని మహాదేవయ్య నగర్ మాతమ్మ గుడి వద్ద గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా కయ్యారపు రాజబాబు కయ్యారపు మురళి, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు లేబాకం మురళి ఎన్నుకోవడం జరిగింది తదుపరి నూకలపాలెం గ్రామంలో కమిటీ సభ్యులుగా జడ రాజా, గోచి రమణయ్య, గోవిందు గంగయ్య, దూదేపల్లి మాతయ్య, జడ రత్నయ్య గోచి నాగరాజు ఎన్నికైనారు తదుపరి దొరవారిసత్రం మండలంలోని ఏకొల్ల అరుంధతియవాడలో గ్రామ కమిటీ సభ్యులుగా గోవిందు సునీల్ గోవిందు మాతయ్య ఉచ్చురు సుబ్రహ్మణ్యం గోవిందు వాణి కోతిపాక వెన్నెల మాదిగ ఎన్నికైయ్యారు. తదుపరి వేణుంబాకం గ్రామంలో గ్రామ కమిటీలను నియమించటం జరిగింది. ప్రతి గ్రామంలో మాదిగ విద్యార్థి సమైక్య మాదిగ మహిళా సమైక్య మాదిగ ఉద్యోగుల సమైక్య కమిటీలతో పాటు ఎమ్మార్పీఎస్ కమిటీలను నిర్మిస్తూ మాదిగల విశ్వరూపాన్ని హైదరాబాద్ లో ముప్పై లక్షల మంది మాదిగలు విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ కాంగ్రెస్ వామ పక్షాలు దేశం లోని ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా జరగబోవు పార్లమెంట్ సమావేశాల్లో గొంతెత్తి మాట్లాడకపోతే ఏ పార్టీలైతే %బాఎ% వర్గీకరణ సమస్యపై పార్లమెంట్ లో ప్రస్థావించని పార్టీలను ప్రాంతాల వారీగా ఓడించటానికి విశ్వరూప మహా సభ దిశ దశ నిర్దేశిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం సూళ్లూరుపేట నియోజకవర్గం ఎం ఎస్ పి ఇంచార్జి కుక్కమల్లి రవి మాదిగ దొరవారిసత్రం మండల ఎం ఎస్ పి ఇంచార్జి కంటేపల్లి నాగేశ్వర రావు మాదిగ అధ్యక్షణ జరగ్గా ఎం ఎస్ పి జాతీయ నాయకులు గోవిందు వాసు మాదిగ దొరవారిసత్రం మండలం ప్రధాన కార్యదర్శి గోవిందు సునీల్ నాయుడుపేట మండల ఎం ఎస్ పి ఇంచార్జి మాచవరం శ్రీనివాసులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### మేరీ మాటి - మేరా దేష్ "మిట్టికో సమాన్ - విరోంకో వందన్"



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా "మేరీ మాటి – మేరా దేష్","మిట్టికో సమాన్ - విరోంకో వందన్" కార్యక్రమాలలో భాగంగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సనత్ నగర్ కు చెందిన సైనికుడు ఉమామహేశ్వర్ రావుని ఘనంగా సన్మానించిన మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్.వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ భద్రత కోసం, దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం జరిపిన స్వతంత్ర సమరయోధుల, దేశ సైనికుల, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన కర్తవ్యమని, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు 75 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "అజాదికా అమృత్ మహోత్సవ్" పేరిట గత ఏడాది నుండి దేశవ్యాప్తంగా ఉన్న స్వతంత్ర సమరయోధులను , అమరవీరులకు స్మరించుకుంటూ వారి ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వారి త్యాగాలను మరొక్క సారి గుర్తుచేశారు."ఆజాది కా అమృత్ మహోత్సవం " ముగింపు గా ఈవిధంగా దేశం కోసం పోరాడిన వారిని మా చేతుల మీదుగా సన్మనించుకోడం మా అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమాలను బిజెపి ముఖ్యనాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయానంద్,జిల్లా ఆఫీస్ సెక్రటరీ రావుల లక్ష్మినారాయణ, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కన్నూరి చంద్రకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకూరి శ్రీనివాస రావు,సీనియర్ నాయకులు హృషికేశవ్,డివిజన్ అధ్యక్షులు కన్నురి క్రాంతికుమార్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి సిర్మనీ నరేష్,డివిజన్ ఉపాధ్యక్షులు సీవీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంప్రసాద్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే కేపీవీ**

**సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్**

**సహకారంతో కుత్బుల్లాపూర్ అభివృద్ధి**

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 6 వేల కోట్లతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో కూడా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా చరిత్ర సృష్టించబోతున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ లో 100 వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా శనివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణ రావు, స్థానిక కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. నిర్విరామంగా 99 రోజులు పూర్తి చేసుకుని వందో రోజుకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీ హెూమ్స్ కాలనీ, ఎస్.జే.బీ హెూమ్స్ కాలనీ, నందనవనం కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, సాయి అనురాగ్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ రూ. 2 కోట్ల 37 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో రూ. 6000 వేల కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం అని, 100 రోజుల ప్రగతి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రగతి యాత్ర ప్రారంభం నుండి ఈ రోజు వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాలనీలో మిగిలిన ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ఒక ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నామని, ఈ ప్రగతి యాత్రలో భాగంగా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రజల సహకారంతో దాదాపుగా పరిష్కరించుకోగలిగామన్నారు. అదేవిధంగా ప్రజల అండ దండలతో వారి ఆశీస్సులతో నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో గులాబీ జండా ఎగరేసి హ్యాట్రిక్ సీఎంగా కెసిఆర్ ను గెలిపించి చరిత్ర సృష్టించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బోయిన్పల్లి మార్కెట్లో ధరల పట్టిక పై ప్రకటనల తెర

**బోయిన్పల్లి మార్కెట్ అధికారుల**

**నిర్లక్ష్యానికి ధరలు**

**పట్టికకు గ్రహనం పట్టింది**

**మార్కెట్లో ఖరిదారులకు**

**కానరాని ఎలక్ట్రానిక్ డిస్ప్లే**

**మార్కెట్ పలక పనిచేదు, ట్రైడర్స్ చెప్పిందే**

**వేదం, అదే ధర ఖాయం**

**లక్షలు వెచ్చిస్తున్న అధికార,**

**సిబ్బందికి, సేవలు శూన్యం**

కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో అన్ని సమస్యలే.గత కొంత కాలంగా రాష్ట్రం లో కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకి, సామాన్యునికి చుక్కలు చూపి స్తుంటే చేసేది ఏమీ లేక కిలో కొనాల్సిన చోట పావు కేజీ తో సరిపెట్టుకోవాల్సి పరిస్థితి ఏర్ప డింది.కానీ రెండు,మూడు రోజులు గా బోయిన్పల్లి మార్కెట్ యార్డు కు అరవెల్స్ అధికంగా రావడం ధరలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి.ప్రతి ఏటా టోమాటా అనంతపూర్ నుంచి జనవరి నుండి ఏప్రిల్ అలాగే ఆగస్టు నెల నుంచి అక్టోబర్ వరకు , ఆగస్టు నుంచి జనవరి, మహారాష్ట్ర నుంచి ఏప్రిల్, డిసెంబర్ మాసంలో రావాల్సిన పంట భారీ వర్షాలు కారణంగా టమాటా నీట మునిగడం, కొన్ని చోట్ల పంటే సాగు చేయకపోవడం వల్ల దిగుమతి లేక, కేవలం ఆంధ్రప్రదేశ్ చిత్తూరు మధనపల్లి, తెలంగాణ మెదక్ జిల్లా జిన్నారం మండలం కొడిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ మైపాల్ రెడ్డి సాగు చేసిన టమాటా గడ్డుకాలం లో మార్కెట్ ని ఆదుకుంది.ప్రస్తుతం మధనపల్లి, కర్ణాటక నుంచి టొమాటో దిగుమతి రెండు వేల నాలుగు వందల ముప్పై టన్నుల సరుకు గత మూడు రోజులుగా బోయిన్పల్లి మార్కెట్ యార్డు కు అరవెల్స్ అధికంగా తరలివస్తున్నాయి.రెండు నెలల క్రితం ఎనిమిది వందల నుంచి వెయ్యి టన్నుల వరకు వచ్చేది టొమాటో.కానీదానితో పాటు మిగతా కూరగాయలు కూడా ధరలు దిగువ స్థాయికి వచ్చాయి అని బోయిన్పల్లి (ఎఫ్ఏపి) ఎంపిక శ్రేణి అధికారి జె.సత్యనారాయణ పేర్కొన్నారు.అలాగే గత మూడు నాలుగు రోజులు గా బోయిన్పల్లి హోల్ సేల్మార్కెట్లో వివిధ రకాల కూరగాయలు ధరలు విధంగా ఉన్నాయి.టొమాటో మాడల్ రకం కిలో నలభై రూపాయలు, బీట్ రూట్ ఇరవై మూడు రూపాయలు, సొరకాయ నలభై, వంకా య పది, క్యాబేజీ ఇరవై,క్యాప్సికమ్ యాభై, క్యారెట్ (నామ్ దారి, కొత్త కొరెడా) ముప్పై ఐదు, కాలీఫ్లవర్ పదిహేను, బీన్స్ ముప్పై, దొండకాయ ముప్పై, పచ్చి మిర్చి యాభై, కీరా ముప్పై, బెండకాయ పది, ఉల్లిపాయ ఇరవై, ఆలుగడ్డ (కర్ణాటక, ఆగ్రా) పద్దెనిమిది, చిలకలదుప్ప ముప్పై ఐదు ఇలా కూరగాయల ధరలు మొత్తం సామాన్యులకుఅందుబాటులో ఉన్నట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.కానీ అసలు ట్రిక్స్ చేస్తుందిఎవరు?లక్షల రూపాయలతో సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ధరల పట్టిక సూచిక బోర్డుని ప్రకటనల ఫ్లెక్సీ తో కప్పివేయడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తోంది.నిత్యం బోయిన్పల్లి మార్కెట్ యార్డు కి వెయ్యిలల్లో ఖరిదుదారులువస్తుంటారు, అదిగాక ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధరల పట్టిక ఏ పరిస్థితుల్లో ఉందో లేదో కూడా తెలియని స్థితిలో మార్కెట్ఉద్యోగులు ఏం వెలగపెడుతున్నారని పలువురు నిలదీస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు నిద్ర లేచి ఫ్లెక్సీ ని తొలగించి మార్కెట్ ధరల పట్టికను అందుబాటులోకి తీసుకురావాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇక అసలు విషయానికి వస్తే మార్కెట్ పాలకమండలి ఎం చేస్తుందో అర్థం కావడంలేదు.రోజు ఉదయం వస్తారు, సాయంత్రం పోతారు,ఇది వారి దినచర్య రైతుపై, మార్కెట్ పై కనీసం అవగాహన లేకపోవడం దురదృష్టకరం.సొంత వాటిపై ఉన్నమక్కువ, అభివృద్ధి పై లేకపోవడం సిగ్గు పడాల్సిన విషయం . ఇప్పటికైనా అధికారుల సమన్వయంతో అందరూ కలిసి పని చేస్తే అన్ని సమస్యలు దఫాలు వారిగా చెక్ పెట్టొచ్చు అంటున్నారు పలువురు.అదిగాక రైతు కష్టాలు ప్రత్యేకంగా తెలుసుకోవాలంటే దగ్గరలో ఉన్న గ్రామాలను సందర్శిస్తేవాస్తవాలు అర్థమవుతాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# బోయిన్పల్లి మార్కెట్లో కొత్త అసోసియేషన్ జగన్నాథ్ సూత్రధారి ఎవరు.?

**ఆల్రాడి అసోసియేషన్లో కొనసాగుతున్న రాజీనామా చేయకుండా**

**కొత్త కమిటీలో జీ.ఎస్ ఎంటీ ?**

**పాత కమిటీలో ఉన్నవారే కొత్త అసోసియేషన్లో ఉండడం విడ్డూరం.**

**ఇలా నూతన అసోసియేషన్లో ఉన్న వారికి పాతదానిలో ఓటు హక్కు ఉంటుందా ?**

**రేపు జరగబోయే జనరల్ బాడీ సమావేశం సమాచారం ఇస్తారా సమస్యలు ఎన్నో**

**గొడుగు ఒక్కటేసికింద్రాబాద్ వెజిటబుల్**

**కమీషన్ ఏజెంట్ అసోసియే షన్ ఎస్జీఆర్.**

**బోయిన్పల్లి పరువును బజారు నా వేస్తుంది ఎవరు?**

**అంతర్గత పోరు, అధికారులను జోరు పెంచుతుంది.**

**మార్కెట్లో ఎదో ఒకచోట చర్చ లు, షోకాజ్,నోటీసులు జారీలో "నో కాంప్రమైజ్".**

**మార్కెట్లో ట్రాఫిక్ జామ్ని ఎదు ర్కొనే సత్తాలేని అసోసియేషన్.**


GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
HYDERABAD

Certificate of Registration

( No - 232 of 2023 )

I hereby certify that 'THE BOWENPALLY VEGETABLES COMMISSION AGENTS WELFARE ASSOCIATION', Shop No. B-38/ Dr B R Ambedkar Vegetable Market Yard/ Bowenpally/ Secunderabad/ Hyderabad/ Telangana/ India/ on this day registered under the Telangana Societies Registration Act., 2001

HYDERABAD

REGISTRAR OF SOCIETIES HYDERABAD

Comment Highlight Draw Text Fill & Sign More

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియే షన్ 1979 లో ఏర్పాటు చేశారు.ఈ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం మార్కెట్లో ఏ ట్రైడర్స్ కి ఏ ఇబ్బందులు తలెత్తినా, వారి పక్షాన నిలబడి మార్కెట్ యార్డు అధికారులతో అమీ తుమీ తెల్చుకుంటారు.కానీ ప్రస్తుతం అసోసియేషన్ సేవలు అధికారులు పల్లకి మోయడానికే సరిపోతుంది, కానీ కమిషన్ ఏజెంట్లు సమస్యలు పట్ల ఫోకస్ తగ్గింది అని ఓ వర్గం ఆరోపణలు.2021 డిసెంబర్ 20 న మోండా మార్కెట్ నుంచి విడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ గా అవతరించినప్పటి నుంచి పెద్దగా చెప్పుకోవ దానికి ఏమి లేవని పలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో గత కొంత కాలంగాట్రైడర్స్ ని పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ జామ్ సమస్యను ఎవ్వరూ పట్టించుకోకపోవ డంతో మనస్థాపానికి గురైకొత్తగా" ది బోయిన్పల్లి వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయాల్సిందే అని ఓ తీర్మానానికి వచ్చిన పలువురు కమీషన్ ఏజెంట్లు. చేసేది ఏమీ లేక నూతన అసోసియేషన్ ముఖ్యోద్దేశం ట్రాఫిక్ నరకం నుంచి బయటపడాలి ,అనితప్పని పరిస్థితుల్లో కొత్త బాడీని ఏర్పాటు చేశారని విశ్వసనీయ సమాచారం .కానీ సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమదేవంధర్ రెడ్డి వివరణ మరోలా ఉంది.అప్పట్లో వంద పైచిలుకుదుకాణాలు, రోడ్లు వెడల్పు గాఉండేవి ప్రస్తుతం మూడింతలుమార్కెట్ విస్తరించింది, అరవె ల్స్ అధికంగా రావడం మరో కారణమన్నారు. వీటినుంచి బయటపడాలంటేమొదటిగా అసోసియేషన్ ఎన్నికలు, ఆపై ఉన్నత అధికారులతో భేటీ.సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లు అసోసి యేషన్ బాడీలో ఓ కీలకమైన వ్యక్తి ఉన్నతమైన పదవిలో ఉండి,ఆ పదవికి రాజీనామా చేయకుండా మరొ నూతన అసోసియేషన్ లో ఏవిధంగా కీలకపాత్ర పోషిస్తారు ఇది ముమ్మాటికీ చెల్లుబాటు కానేకాదు , కానీ అసోసియేషన్ వాస్తవాలను ఆయన పలువురు తో పంచుకున్నారు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో సార్వత్రిక ఎన్నికలవాతావరణం కన్పిస్తున్నట్లుఉండడం గమనిస్తుంటే రేపు జరగబోయే ఎన్నికలు సజావుగా సాగేందుకు ట్రైడర్స్ సహకరిస్తారా అంటే ప్రశ్నార్థకమే.అదిగాక గత ఆరేడు ఏళ్లుమార్కెట్ యార్డు కు దూరంగా ఉన్న వ్యక్తి నూతన కమిటీ లోఅధ్యక్ష పదవికి న్యాయం చేస్తారా ? షాపులు అమ్ముకున్న వారు కూడా సభ్యులు అవుతారా అంటే హాస్యాస్పదంగా ఉందంటూ పలువురు వ్యంగ్యంగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నదాంట్లో ఉంటూ సత్తా చాటాల్సిన వారు కొత్త కూటమి తో ఏం సాధిస్తారరు అని ప్రశ్నిస్తున్నారు మరికొందరు.ఇరవై ఏళ్ల క్రితం నూట పంతొమ్మిది మంది కమీషన్ ఏజెంట్లు ఉండగా, ప్రస్తుతం నాలుగోందల పైచిలుకు వ్యాపారస్థులు బోయిన్పల్లి మార్కెట్లో విస్థరించారంటే పరిస్థితి ఏ విధంగా దాపురించిందో ఇట్టే తెలిసిపోతుంది అని,




వారి వల్లే సమస్యలు గబ్బిలాలు వలే పట్టి పీడిస్తున్నాయి.మొదటగా గ్రౌండ్ పరిశీలించగా ఆకాశంలో ఉట్టి కదుతున్నారని మార్కెట్లో కొందరు గుసగుసలు వినిపిస్తున్నాయి.వీటన్నింటికి కారణం మార్కెట్లో పాతుకు పోయిన జటిలమైన సమస్యలే తప్ప మరేమీ కాదని మరి కొందరు వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఇక మరికొందరైతేమనం మనం గొడవపడి రోడ్డున పడిన్నట్లు ఉందన్నారు."చాట్ల తవుడు పోసి గొడవపెట్టింది ఎవరు"అంటూ ఆరా తీసే పనిలో పడ్డారుమిగిత వాళ్ళు.మేజార్టీ కమిషన్ ఏజెంట్లు అభిప్రాయంఅందరూ కలిసి ఒకే పేరులో ఉన్న అసోసియేషన్ తరపున వారి ప్యానెల్ ని ప్రకటించి, వారి బల ప్రదర్శన నిరూపించాలి కానీ అన్నం పెట్టే విస్తరిలోఉమ్మేయడం కాదని పలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.చూడాల్సిందే రేపు జరగబోయే జనరల్ బాడీ మీటింగ్ లో ఏఅంశాలు తెరపై కి వస్తాయో అంటున్నారు బోయిన్పల్లి కమీషన్ ఏజెంట్లు.

## భట్రాజు కుల బంధువుల ఆత్మీయ సమ్మేళనం



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బడుగు, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ,ప్రతి కులానికి గౌరవ సూచికంగా కుల సంఘ భవనాలు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భట్రాజు కుల సంఘానికి కోకాపేటలో సంఘ భవన నిర్మాణానికి 20 గుంటల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకు గాను ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని భట్రాజు కుల సంఘం హైదరాబాద్ అధ్యక్షులు అంబటి బాపిరాజు, ప్రధాన కార్యదర్శి జొన్నగడ్డల మూర్తి రాజు, ఉపాధ్యక్షులు బొల్లెపల్లి నరసరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే బీసీల బంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాలేరు వెంకటేష్ కృషి మరువలేనిదని అంబర్ పేట భట్రాజు కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఒక ప్రక్క అంబర్ పేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, తన శాయశక్తుల నియోజకవర్గ ప్రజల సమస్యలను తీర్చడంతో పాటు బడుగు వర్గాల కోసం వారు చేస్తున్న కృషి మరవలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేడు త్రిశూల్ కన్వెన్షన్ హాల్లో భట్రాజు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ని ఆహ్వానించామని ఈ కార్యక్రమానికి భట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, జాడ సాగర్ రాజు, మహిళా అధ్యక్షురాలు ప్రతిఘటన హేమలత, రాష్ట్ర యువజన అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం భరద్వాజ రాజు, ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేస్తున్నారని కుల బంధువులందరూ ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

## శ్రీవాణి గాయిత్రీ బ్రాహ్మణ భవన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు: శ్రీరామ్ శర్మ

భడంగ్ పేట్ (ప్రశ్నాన్యూస్) బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోగల ఎం.సీ.అర్ కాలనీ లోని శ్రీ వాణీ గాయిత్రి బ్రాహ్మణ భవనంలో ఈ నెల 11నుండి 13 వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ గణపతి, చండీ పారాయణ సహిత లక్ష్మీ గణపతి చండీ రుద్ర హెూమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వైదిక కార్యక్రమ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పి శ్రీరాంశర్మ తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరిస్తు తేది 11(శుక్రవారం) అఖండా ధీపారాధ,పుణ్యాహవచనం, కంకణ ధారణ,కళష ధారణ, లక్ష్మీ గణపతి పూజ. మద్యాహ్నం 3 గంటల నుండి చండీ పారాయణం,కుంకుమార్చన,సంస్కృతిక కార్యక్రమాలుంటాయని, తేది 12.(శనివారం) ఉదయం 5 గంటలకు షోడశోపచార పూజ, చండీ పారాయణం, నీరాజనం, మంత్రపుష్పం మధ్యాహ్నం 3 గంటల నుండి చండీ పారాయణం కుంకుమార్చన సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, తేది.13 (అదివారం) ఉదయం 5 గంటల నుండి షోడశోపచార పూజ,శ్రీ లక్ష్మి గణపతి చండీ, రుద్ర నవగ్రహ హెూమాలు,బలిహరణ, పూర్ణాహుతి, నీలసరాజణ మంత్రపుష్పం, మండప ఉద్వాసన, కలశోదక ప్రోక్షణ, దీక్షా విరమణ, మహధాశీర్వాధం, బుత్విక్ సన్యాసం తీర్ధ ప్రసాదాల వితరణతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గోని ధన వస్తు రూపేనా సహకరించి అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని కోరారు.

## శ్రీరామమందిర్‌లో హనుమా చాలీస పఠణం



రాంకోఠి (ప్రశ్నాన్యూస్) హిందు దేవుళ్లలో ధైర్యానికి మారుపేరు, ప్రతిరూపంగా ఆంజనేయ స్వామి అని భక్తుల విశ్వాసం. స్వామి వారిని భక్తి శ్రద్దలతో పూజిస్తే చెడు శక్తుల పై విజయం సాధిస్తామని, ఎక్కడైతే రామ భజన జరుగుతుందో అక్కడ ఆంజనేయస్వామి భక్తులతో పాటు భజన కార్యక్రమంలో పాల్గోంటాడని భక్తుల పూర్తి విశ్వాసం.

ఇక హనమత్ నామస్మరణ వినబడగానే దుష్ట శక్తులు భయ పడిపోతాయని, ప్రత్యేకంగా ప్రతి మంగళవారం, శనివారం స్వామి వారి పూజలు, భజనలను చేస్తే స్వామి అనుగ్రహం పొంద వచ్చని భక్తుల నమ్మకం. ఈ నేపధ్యంలోనే రాంకోఠి లోని శ్రీ రామ మందిరం లో గత 59 వారాలుగా హనుమాన్ చాలీసా, భజన కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యన్. జగదీష్, శ్రీనివాస్, ప్రహ్లాద్, ప్రదీప్ గౌడ్, సంతోష్, అరవింద్ కుమార్, భాల్ చందర్, జగన్, వినాయక్, తెలంగాణ భజరంగ్ సేన రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ యస్. శ్రీనివాస్ గుప్త తదిదరులు పాల్గోన్నారు.

### విలోచవరంలో గద్దర్ కు ఘన నివాళులర్పించిన గ్రామస్తులు



**మంథని( ప్రశ్న న్యూస్)** అనారోగ్యంతో ఆసుపత్రిలో అమరుడైన ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆత్మ శాంతికై విలోచవరం హనుమాన్ దేవాలయం నుంచి బస్టాండ్ వరకు గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండ కుమారస్వామి, కొండ శ్రీనివాస్ , దేవరకొండ రమేష్, జాగటి బానయ్య, కొండ వెంకట నరసింహులు, కొండ శ్రీధర్, కొండ దేవేందర్, పుట్ట రాజయ్య, నరేడ్ల రాజమల్లు, పుట్ట ప్రమీల, పుట్ట రాజేశ్వరి, పుట్టరాదక్క గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సోదరీమణులు గ్రామ ప్రజలంతా మమేకమై ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళులర్పించారు.

## దిష్టిబొమ్మ దగ్ధం..

**రాయికల్- :** రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం బిజెపి నాయకులు అర్హులైన అందరికి బీసీ బందు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ బీసీ బందు అమలులో బీసీలకి అన్యాయం జరుగుతుందని అర్హులైన, దరఖాస్తు చేసుకున్న వృత్తిపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరికీ బీసీ బందు ఇవ్వాలని అన్నారు. బీసీ కార్పొరేషన్ పేరుతో కొందరికి ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కునారపు భుమేష్, బన్న సంజీవ్, రాజనాల మధు కుమార్, చెలిమెల లోకేష్, సింగని సతీష్, మచ్చ నారాయణ, సామల్ల సతీష్, అల్లే నర్సయ్య, రామకృష్ణ, శంకర్, భీమలింగం, రవి, ఎల్లా గౌడ్, నరేష్, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో రోటరీ క్లబ్ సహాయక కార్యక్రమాలు



నాంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రకృతి కన్నెర్ర చేస్తే పరిణామాలు ఎంత భయానకంగా ఉంటాయో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చూసాము. నధులు ఉప్పొంగడంతో జలప్రళయంలో ఉర్లకు ఉర్లు నామ రూపాలు లేకుండా కొట్టుకుపోయాయి.ఈ నేపధ్యంలో వరద భాధితులను ఆదుకునేందుకు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు మేమున్నామంటు భాధితులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతు వారిని అక్కున చేర్చుకోవడం జరిగింది. అయితే ఇప్పుడిప్పుడే వరద ప్రభావిత ప్రాంతాలలో పరిస్థితులు కొంత మేరకు మెరుగుపడడంతో భాధితులు తమ తమ నివాసాలకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సహయక కార్యక్రమాలలో రోటరీ క్లబ్ వారి పాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. వరద ప్రభావంతో అత్యధికంగా నష్టపోయిన ప్రాంతాలలో ముఖ్యంగా ములుగు జిల్లాలోని కొండాయి గ్రామం ఒకటి కాగా ఆ చుట్టు ప్రక్కల గల మాల్యాల తదితర గ్రామాలు భారీ నష్టాన్ని చవిచూసాయి. డిస్ట్రిక్ట్ ఎకనామిక్ అండ్ కమ్యూనిటి డెవలప్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ చిత్రా.సి.ఐరావతం మాట్లాడుతు రోటరీ క్లబ్ వారిచే నిర్వహించబడిన సహయక కార్యక్రమాలను వివరించారు. తమ రోటరీ క్లబ్ అఫ్ డిస్ట్రిక్ట్ (3150) బృందాల



సభ్యులచే ములుగు జిల్లాలోని కొండాయితో పాటు పరిసర గ్రామాలకు చెందిన 300 ల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలలోని సెల్టర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. వరదర వల్ల వచ్చిన జలప్రళయంతో అత్యంత విషాధకర పరిస్థితుల ఏర్పడిన్నాయని,అన్ని నెట్ వర్క్ లు మోరాయించడంతో కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో మెబైల్ పోన్స్ మూగబోవడం సమస్యను మరింత జఠిలంగా మార్చాయని, జిల్లా పోలీస్ శాఖ, యన్.డి.ఎఫ్.ఆర్ బృందాలు శాటిలైట్ పోన్స్ ఉపయోగిస్తు రెస్కూ చేయడం ఎంతో దైర్య, సాహసలతో కూడుకున్న వ్యవహరమని తెలిపారు. ఇక ములుగు శాసన సభ్యురాలు సీతక్క, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్. గౌస్ ఆలమ్, ఏ.ఎస్.ఐ.



శ్రీవాంత్ సహయక బృందాలను ఉత్తేజపరుస్తు వారితో కలిసి స్వయంగా సహయక కార్యక్రమాలలో పాల్గోనడం వారికి ప్రజల పట్ల ఉన్న చిత్త శుద్దికి నిదర్శన మని కొనియాడారు.ఈ రెస్కూ ఆపరేషన్ లో రోటరీ క్లబ్ స్మార్ట్ హైదరాబాద్,రోటరీ క్లబ్ హైదరాబాద్ ప్రైడ్, రోటరీ క్లబ్ గ్లోబల్ చాంపియన్స్, రోటరీ క్లబ్ సికింద్రాబాద్, రోటరీ క్లబ్ అభ్యుదయ, రోటరీ క్లబ్ నిజామాబాద్ జెమ్స్, రోటరీ క్లబ్ నర్సంపేట్, ఇన్నర్ వెల్ క్లబ్ ఆఫ్ ఏక్ తా చిలుకూరిపేట్ వారిచే సేకరించబడిన నిత్యావసర వస్తువులు, బట్టలను వరద ప్రభావిత ప్రాంతాలలోని భాధితులకు అందచేసారు. ఈ సహయక బృందంలో అసిస్టెంట్ గవర్నర్.ఆర్టీఎన్.మేధా, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్. ఆర్టీఎన్.అనితా, ప్రసిడెంట్. ఆర్టీఎస్.కళ్యాణి, ప్రసిడెంట్.ఆర్టీఎస్.రంజిత్, అసిస్టెంట్ గవర్నర్. ఆర్టీఎన్. కోటేశ్వర్ రావ్ తదితరులు పాల్గోనట్లు డాక్టర్.చిత్రా.సి.ఐరావతం తెలిపారు.

## టిఎస్ఆర్టీసీ ట్రాకింగ్ యాప్ 'గమ్యం' ఆవిష్కరించిన ఎండి సజ్జనర్

**(వెంపటి విజయ్ కుమార్- ప్రశ్న న్యూస్)** సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు టిఎస్ఆర్టీసీ మరో ముందుడుగు వేసింది. అత్యాధునిక ఫీచర్లతో బస్ ట్రాకింగ్ యాప్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది. ఈ బస్ ట్రాకింగ్ యాప్ నకు 'గమ్యం' గా నామకరణం చేసింది.హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ ప్రాంగణంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో 'గమ్యం' యాప్ ను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రారంభించారు. యాప్ సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వీలినం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు చెబుతూ టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ కి కూడా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని సంస్థ స్వాగతిస్తూ రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలమనే విశ్వాసం తనకుందన్నారు. రెండేళ్లుగా ప్రజలకు ప్రజా రవాణా వ్యవస్థను దగ్గర చేసేందుకు ఎన్నో విప్లవాత్మక మార్పులకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం శ్రీకారం చుట్టిందని, ప్రతి రోజు 45 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న సంస్థ మార్కెట్ లోని పోటీని దీటుగా ఎదుర్కోనేందుకు ఈ మధ్యకాలంలో అత్యాధునిక హంగులతో కూడిన 776 కొత్త బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆపై యాప్ ప్రయోజనాలను వివరిస్తూ అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే ఎస్ఆర్టీసీ బస్సుల సమాచారన్నంతా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఇకపై బస్సు ఎక్కడుందో, ఎప్పుడొస్తుందో అని వేచిచూడాల్సిన అవసరం లేదని, అత్యాధునిక ఫీచర్లు గల 'గమ్యం' యాప్ తో ఆర్టీసీ బస్సు మన వద్దకు రావడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. "ప్రస్తుతం టీఎస్ఆర్టీసీకి చెందిన 4,170 బస్సులకు ట్రాకింగ్ సదుపాయం కల్పించాం. హైదరాబాద్ లోని పుష్పక్ ఎయిర్ పోర్ట్, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసులకు ట్రాకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. అదే విధంగా జిల్లాల్లో పల్లె వెలుగు మినహా అన్ని బస్సులకు ఈ సదుపాయం కల్పించబడింది. అక్టోబర్ నెల నుంచి మిగతా సర్వీసులన్నింటికీ ట్రాకింగ్ సదుపాయాన్ని అనుసంధానం చేయబోతున్నాం. గమ్యం' యాప్ ద్వారా ఆరంభ స్థానం నుంచి గమ్యస్థానం వరకు ఏఏ బస్సులు ఏఏ సమయాల్లో అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవచ్చు. డ్రైవర్, కండక్టర్ వివరాలు అందులో కనిపిస్తాయి. సిటీ బస్సులకు రూట్ నంబర్ ఎంటర్ చేసి బస్సు ఎక్కడుందో



పసిగట్టొచ్చు. దూరప్రాంత సర్వీసులకు రిజర్వేషన్ నంబర్ ఆధారంగా బస్సులను ట్రాకింగ్ చేయొచ్చు. ఈ యాప్ ద్వారా సమీపంలోని బస్టాప్ లను తెలుసుకోవచ్చు. ఆ సమాచారంతో జర్నీని ప్లాన్ చేసుకోవచ్చు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ తెలిపారు.

## మట్టి మాఫియా ఆగడాలు ధ్వంసం అవుతున్న చెరువులు

**- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**
**- చెరువులనూ మింగేస్తున్న వైనం.?**
**- చోద్యం చూస్తున్న రెవెన్యూ, మైనింగ్' ఇరిగేషన్ శాఖ అధికారులు**
**- ఓజిలి మండలంలో విచ్చలవిడిగా మట్టి గ్రావెల్ తవ్వకాలు**
**- కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి**

ఓజిలి ( ప్రశ్న న్యూస్) ఓజిలి మండలంలోమ3 ట్టి మాఫియా రెచ్చిపోతోంది. చెరువులపై పడి ఇష్టానుసారంగా మట్టి తవ్వుకుపోతున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ , మైనింగ్, రెవిన్యూఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో పలు చెరువుల్లో విలువైన మట్టి రాత్రికి రాత్రే మాయమైపోతోంది. అదేమని అధికారులను ప్రశ్నిస్తే అనుమతులిచ్చామని, అందుకే మట్టి తవ్వుకుంటున్నారని చెబుతూ అక్రమ తవ్వకాలను ప్రోత్సహి స్తున్నారు. గతంలో పొలాలకు, ఇతర అవసరాలకు చెరువు మట్టిని ఎక్కువగా ఉపయోగించేవారు. ఇదే సందర్భంలో ఇటుకల తయారీ, వెంచర్లకు కూడా చెరువు మట్టిని ఇష్టానుసారంగా తవ్వేసి తరలించేస్తున్నారు. మట్టి ,గ్రావెల్లో లక్షల రూపాయలు వస్తుండడంతోకొత్తగా మాఫియా మట్టి, గ్రావెల్ ,వ్యాపార రంగంలోకి దిగింది. అందుబాటులో ఉన్న చెరువుల్లో ఇష్టానుసారంగా మట్టిని తవ్వేస్తున్నారు. అందుకు ఇరిగేషన్ అధికారులు, మైనింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, లంచాలు మింగి మాఫియాకి సహకరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. మాఫియా కొత్త ఆలోచనకు తెర లేపారు. అనుమతులు గోరంత తొవ్వుకునేది కొండంత, అవి పట్టించుకోకుండా ఉండటానికి అధికారులుముడుపులు తీసు కుంటున్నారు అని ఆరోపణలు లేకపోలేదు.. చేతిలో డబ్బులు పడితే తవ్వకానికి అనుమతు లు తీసుకుంటున్నారు. అందుకోసం కొంత మొత్తం కూడా మొక్కుబడిగా ప్రభుత్వానికి చెల్లించి లక్షల రూపాయలు దోచుకు తింటున్నారని మండల ప్రజలు అంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఇటు వైపు చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.అయితే అదే అనుమతులతో పరిధికి మించి మట్టి తవ్వేస్తున్నారు. ముఖ్యంగా



మట్టి తవ్వకాలను మాన్యువల్‌గా చేపట్టాల్సి ఉండగా అందుకు పూర్తి విరుద్ధంగా జేసీబీ యంత్రాలతో చెరువుల్లో మట్టి తవ్వేస్తున్నారు. దీంతో రాత్రికి రాత్రే వంద నుండి 150 లోడ్లకు పైగా మట్టి బట్టీలకు, లేఔట్లకు, ఇతర ప్రాంతాలకు తరలిపోతుంది. దాదాపుగా ఓజిలి మండలం లో వివిధ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. కేవలం 50 లోడ్‌ల తవ్వకానికి అనుమతులు తీసుకుని 500నుండి 1000 లోడ్‌ల వరకూ ఆయా చెరువుల్లో మట్టిని మాయం చేస్తు న్నారు. ఇదే విషయాన్ని ఆయా ప్రాంతాలకు చెందిన ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ తవ్వకాలకు అను మతులిచ్చామని చెబుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో అయితే జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు, దాడులు చేసిన సందర్భంలోనూ స్థానికంగా ఉన్న అధికారులు మట్టి తవ్వకాలకు అనుమతులున్నాయంటూ మాఫియాను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో బహిరంగంగానే చెరువుల్లో విలువైన మట్టి తరలిపోతున్నది. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. యంత్రాలతో రాత్రింబవళ్లు తవ్వకాలు ఓజిలి మండలం లో మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖకు చెందిన ఏఈ, డీఈ స్థాయి అధికారులు చాలా తెలివిగా



వ్యవహరిస్తున్నారు. తమ తప్పులను బయటకు రానివ్వకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తతో మాఫియాతో చేతులు కలిపి చెరువు మట్టి తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారు అని మండల ప్రజలు అంటున్నారు. ఇక్కడే అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తున్నది అని ప్రజలు వాపోతున్నారు. మాఫియా నుండి పెద్దఎత్తున ముడపులు తీసుకుని మట్టి తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారు అని ఆరోపిస్తున్నారు. దీంతో ఉన్నతాధికారులు కూడా ఆయా ప్రాంతాల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు కదా అని అటువైపు కన్నెత్తి చూడటం లేదు. అసలు ఆ చెరువుల్లో అనుమతులిచ్చిన మేరకే తవ్వకాలు జరపుతున్నారా? అందుకు విరుద్ధంగా పరిధి దాటి మట్టిని తరలిస్తున్నారా అనే అంశంపై దృష్టి సారించడం లేదు. స్థానికంగా ఉన్న అధికారులు చెప్పిందే నిజమని నమ్మేస్తున్నారు. ఆయా గ్రామాలకు చెందిన కొంతమంది స్థానిక గ్రామ ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా అనుమతులున్నాయి కదా అని వారి ఆరోపణలు కొట్టిపారేస్తున్నారు. దీంతో మండల స్థాయిలో రెవిన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులదే హవా అయిపోతుంది. పేరుకు మాత్రం అనుమతులిచ్చి యంత్రాలతో దగ్గరుండి తవ్వకాలు జరిపిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓజిలి మండలంలో వివిధ ప్రాంతాల్లో చెరువుల్లో మట్టి ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. ఉన్నతాధికారులు ఓజిలి మండలంపై దృష్టి పెట్టి మట్టి గ్రావెల్ అక్రమంగా తవ్వేస్తున్న మాఫియా పై ఉక్కు పాదం మోపాలని అవినీతి అధికారుల భరతం పట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నా లో పాల్గొని సభలో మాట్లాడడం జరిగింది.అసలు తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్రూం పథకం ఉందా.?

డబుల్ బెడ్రూం విషయంలో కేసిఆర్ చేతులెత్తేశారు.9 సంవత్సరాలుగా పేదలందరికి అందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి , మాట తప్పిన కేసిఆర్ గృహలక్ష్మి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు.ఇంటి జాగ ఉంటే 5 లక్షలు ఇస్తామన్నారు, ఇప్పుడేమో గృహలక్ష్మి కింద 3 లక్షలు ఇస్తామని అంటున్నారు.ఆకరికి గృహలక్ష్మి పథకాన్ని కూడా సరిగ్గా అమలు చేయాలేని బి ఆర్ ఎస్ ప్రభుత్వం మూడు రోజులు గడువు ఇచ్చి మమఅనిపించారు.రేషన్ కార్డు అర్హతగా గృహలక్ష్మి ఇస్తామని చెప్తున్నారు కానీ తెలంగణా రాష్ట్రంలో 9 ఏళ్లుగా అసలు రేషన్ కార్డులే ఇవ్వలేదు. రేషన్ కార్డు లేని ప్రజల పరిస్థితి ఎంటి ?వారు గృహ లక్ష్మి పథకానికి అర్హులు కాదా ? ప్రజలారా చింతించకండి తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే , మేము అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ ఇండ్లు ఇస్తాం.



# తెలంగాణలో దుశ్శాసన పర్వం

మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన వీడియోలు, తాను పాల్గొన్న కార్యక్రమాల వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తున్నారు. చేనేత దినోత్సవం వేడుకల వీడియో షేర్ చేసిన స్మితాసబర్వాల్, అదేరోజు యువతిని వివస్త్రను చేసిన ఘటనపై మాత్రం స్పందిచలే దు.

**కవిత మౌనం** ఇక ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత తనపై, తన కుటుంబంపై ఆరోపణలు వచ్చినప్పుడు దేశంలోని మహిళలంతా గుర్తొస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తొస్తుంది. కానీ తెలంగాణ మహిళలపై దుశ్యాసన పర్వం జరిగినా, చంపి దహనం చేసినా బాలికలపై లైంగిక దాడి చేసినా స్పందించలేదు. తాజాగా 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో చూపాలని లోక్‌సభలో బండి సంజయ సవాల్ చేస్తే కరెంటు తీగలు పట్టుకుని చూడాలని ట్వీట్ చేశారు ఎమ్మెల్సీ. మహిళను వివస్త్రను చేసిన ఘటనపై మాత్రం మౌనం వహించారు.

**వివరణ కోరిన గవర్నర్** హైదరాబాద్ నగర శివారులోని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువ తిని నడిరోడ్డుపై వివస్త్రను చేసిన ఘటనను గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్య లు తీసుకుని నివేదిక సమర్పించాలని బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను ఆదేశించారు.

**వివరణ కోరిన జాతీయ మహిళా కమిషన్** జవహర్ నగర్‌లో యువతిని వివస్త్రను చేసిన సంఘటనపై నివేదిక పంపాలని జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) తెలంగాణ డీజీపీ అంజనీకుమార్‌ను ఆదేశించింది. ఈ సంఘటనపై ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్ కోరింది. తమ రాష్ట్రం కాని మహిళలపై చూపుతున్న ప్రేమ, సానుభూతిని, సొంత రాష్ట్రం మహిళలు, యువతులు, బాలికలపై చూపకపోవడమే బాధిస్తోంది. యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన వీడియోలు, తాను పాల్గొన్న కార్యక్రమాల వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తున్నారు. చేనేత దినోత్సవం వేడుకల వీడియో షేర్ చేసిన స్మితాసబర్వాల్, అదేరోజు యువతిని వివస్త్రను చేసిన ఘటనపై మాత్రం స్పందిచలే దు.

**కవిత మౌనం** ఇక ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత తనపై, తన కుటుంబంపై ఆరోపణలు వచ్చినప్పుడు దేశంలోని మహిళలంతా గుర్తొస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తొస్తుంది. కానీ తెలంగాణ మహిళలపై దుశ్యాసన పర్వం జరిగినా, చంపి దహనం చేసినా బాలికలపై లైంగిక దాడి చేసినా స్పందించలేదు. తాజాగా 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో చూపాలని లోక్‌సభలో బండి సంజయ సవాల్ చేస్తే కరెంటు తీగలు పట్టుకుని చూడాలని ట్వీట్ చేశారు ఎమ్మెల్సీ. మహిళను వివస్త్రను చేసిన ఘటనపై మాత్రం మౌనం వహించారు.

**వివరణ కోరిన గవర్నర్** హైదరాబాద్ నగర శివారులోని జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువ తిని నడిరోడ్డుపై వివస్త్రను చేసిన ఘటనను గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్య లు తీసుకుని నివేదిక సమర్పించాలని బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను ఆదేశించారు.

**వివరణ కోరిన జాతీయ మహిళా కమిషన్** జవహర్ నగర్‌లో యువతిని వివస్త్రను చేసిన సంఘటనపై నివేదిక పంపాలని జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) తెలంగాణ డీజీపీ అంజనీకుమార్‌ను ఆదేశించింది. ఈ సంఘటనపై ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్ కోరింది. తమ రాష్ట్రం కాని మహిళలపై చూపుతున్న ప్రేమ, సానుభూతిని, సొంత రాష్ట్రం మహిళలు, యువతులు, బాలికలపై చూపకపోవడమే బాధిస్తోంది.

# జగన్ డిజిటల్ సంతకాలు దుర్వినియోగం

చేసినట్లు చెప్పారు. అయితే, ఏ ఫైల్‌కూ తుది ఆమోదం రాలేదని.. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ చేస్తున్నామన్నారు. డాక్టర్లు, టీచర్ల బదిలీకి సంబంధించిన ఫైల్స్‌కు సీఎంపీలు జారీ చేశారని సీఎం పేషీలోని కార్యదర్శి భరత్ గుప్తా మొదట ఈ డిజిటల్ సంతకాల టాంపరింగ్ చేసినట్టు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. సీఎంవో ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య డిజిటల్ సంతకం దొంగిలించి సీఎంపీలు జారీ చేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ చేస్తున్నామని ఎస్పీ హర్ష వర్ధన్ రాజు వెల్లడించారు.సీఎం కార్యాలయంలోని అధికారుల అధికారిక లాగిన్ వివరాలను తెలుసుకుని తమకు కావాల్సిన ఫైళ్లకు ఉన్నతాధికారులకు తెలియకుండా డిజిటల్ సిగ్నేచర్ ద్వారా అప్రూవల్ ఇచ్చేసినట్లుగా కొంత కాలం కిందట వెలుగులోకి వచ్చారు. ఈ అంశం సీఎంవో మఖ్య కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి దృష్టికి వచ్చింది. సీఎంపీల ఫోర్జరీ, ఉన్నతాధికారుల లాగిన్ వివరాల దుర్వినియోగంలో తన పేషీలోని అటెండర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర ఉందని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే సీఎం వోకు సంబంధించిన అంశం కావడంతో ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉండటంతో కేసునుసీఐడీకి అప్పగించారు.మరోవైపు ఏపీ సీఎంవోలో డిజిటల్ సంతకాల దుర్వినియోగంపై విపక్షాలు ఇప్పటికే జగన్ సర్కార్ పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రికి తెలియలేదని ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఐడీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు సాగిస్తోంది. ఇప్పటికే అరెస్టు చేసిన ఐదుగురు నిందితుల్ని కోర్టులో హాజరు పర్చి రిమాండ్ కూడా తరలించినట్లు తెలుస్తోంది. వీరిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే తదుపరి వివరాలు బయటపడే అవకాశాలున్నాయి.సీఎంవోలో డిజిటల్ సంతకాన్ని డేటాఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్లు ఉపయోగించి సీఎంపీలు జారీ చేసే పరిస్థితి ఉండదని దీని వెనుక పెద్ద తలకాయలు ఉన్నారన్న ఆరోపణలుకూడా వస్తున్నాయి. అయితే సీఐడీ అరెస్ట్ చేసిన ఐదుగురు అటెండర్ ఆ స్థాయి ఉద్యోగులే. అందుకే ఈ కేసు వెనుక కొన్ని కీలకమైన విషయాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలు రావడానికి కారణం అవుతోంది.

# కేసీఆర్‌కు నిద్రమత్తు వదలటం లేదు

చేసినట్లు చెప్పారు. అయితే, ఏ ఫైల్‌కూ తుది ఆమోదం రాలేదని.. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ చేస్తున్నామన్నారు. డాక్టర్లు, టీచర్ల బదిలీకి సంబంధించిన ఫైల్స్‌కు సీఎంపీలు జారీ చేశారని సీఎం పేషీలోని కార్యదర్శి భరత్ గుప్తా మొదట ఈ డిజిటల్ సంతకాల టాంపరింగ్ చేసినట్టు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. సీఎంవో ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య డిజిటల్ సంతకం దొంగిలించి సీఎంపీలు జారీ చేశారని తెలిపారు.

ఈ వ్యవహారంపై తదుపరి విచారణ చేస్తున్నామని ఎస్పీ హర్ష వర్ధన్ రాజు వెల్లడించారు.సీఎం కార్యాలయంలోని అధికారుల అధికారిక లాగిన్ వివరాలను తెలుసుకుని తమకు కావాల్సిన ఫైళ్లకు ఉన్నతాధికారులకు తెలియకుండా డిజిటల్ సిగ్నేచర్ ద్వారా అప్రూవల్ ఇచ్చేసినట్లుగా కొంత కాలం కిందట వెలుగులోకి వచ్చారు. ఈ అంశం సీఎంవో మఖ్య కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి దృష్టికి వచ్చింది. సీఎంపీల ఫోర్జరీ, ఉన్నతాధికారుల లాగిన్ వివరాల దుర్వినియోగంలో తన పేషీలోని అటెండర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పాత్ర ఉందని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే సీఎం వోకు సంబంధించిన అంశం కావడంతో ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉండటంతో కేసునుసీఐడీకి అప్పగించారు.మరోవైపు ఏపీ సీఎంవోలో డిజిటల్ సంతకాల దుర్వినియోగంపై విపక్షాలు ఇప్పటికే జగన్ సర్కార్ పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రికి తెలియలేదని ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఐడీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు సాగిస్తోంది. ఇప్పటికే అరెస్టు చేసిన ఐదుగురు నిందితుల్ని కోర్టులో హాజరు పర్చి రిమాండ్ కూడా తరలించినట్లు తెలుస్తోంది. వీరిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే తదుపరి వివరాలు బయటపడే అవకాశాలున్నాయి.సీఎంవోలో డిజిటల్ సంతకాన్ని డేటాఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్లు ఉపయోగించి సీఎంపీలు జారీ చేసే పరిస్థితి ఉండదని దీని వెనుక పెద్ద తలకాయలు ఉన్నారన్న ఆరోపణలుకూడా వస్తున్నాయి. అయితే సీఐడీ అరెస్ట్ చేసిన ఐదుగురు అటెండర్ ఆ స్థాయి ఉద్యోగులే. అందుకే ఈ కేసు వెనుక కొన్ని కీలకమైన విషయాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలు రావడానికి కారణం అవుతోంది.

# త్యాగశీలులను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి
## చందుపట్ల సునీల్ రెడ్డి

**మంథని (ప్రశ్న న్యూస్ )** స్వాతంతోద్యమంలో పాల్గొని అమరులైన వారి త్యాగాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శనివారం గాంధీ చౌక్ లో స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతం ఎందరో మహానుభావులకు పుట్టినిల్లుగా విరసిల్లిందని ఈ ప్రాంతం నుండి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నవారు అలాగే రజాకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసినవారు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అలాంటి వారిని స్మరించుకోవడం మన బాధ్యతగా గుర్తించాలని అందులో భాగంగానే ఈరోజు వారి కుటుంబ సభ్యులకు ఆత్మీయ



సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మన మట్టి మన దేశం అంటూ ముందుకు సాగాలని దేశం కోసం ధర్మం కోసం ఎల్లప్పుడూ పాటుపడాలన్నారు. పార్టీలకతీతంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చాలామంది పాల్గొని తమ సన్మానాన్ని స్వీకరించాలని మరికొందరిని ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుపడాలని తెలిసి చాలా బాధ కలిగిందన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎవరికి భయపడకుండా పనిచేసిన మీ పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని ఈ తరం వారు కూడా ఇలా భయభ్రాంతులకు గురికావడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి తో పాటు బిజెపి మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాపర్తి సంతోష్, బిజెపి జిల్లా ప్రతినిధి పోతన వేణి క్రాంతి, ఎడ్ల సదాశివ్ సన్మాన గ్రహీతలు పనకంటి సతీష్ కుమార్, అవధానుల పాపయ్య, దేవల్ల ఓంకార్, చొప్పకట్ల శ్రీకాంత్, మహావాది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో లొంగతీసుకుంటే పదేళ్లు జైల్లోనే

అమిత్ షా వెల్లడించారు. బీఎన్ఎస్ బిల్లు ప్రకారం తప్పుడు వాగ్దానాలతో తమ గుర్తింపును దాచిపెట్టి మోసపూరితంగా మహిళను వివాహం చేసుకున్నా లేదా ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకున్నా పదేళ్ల వరకు జైలు శిక్షకు అర్హులు.'మహిళలపై నేరాలు, వారు ఎదుర్కొంటున్న అనేక సామాజిక సమస్యలను ఈ బిల్లులో ప్రస్తావించారు.. వివాహం, ఉద్యోగం, పదోన్నతి వంటి తప్పుడు వాగ్దానాలతో మొదటిసారి మహిళలతో సంభోగం నేరంగా పరిగణిస్తారు" అని హోం మంత్రి ఆయన అన్నారు. పెళ్లి పేరుతో నమ్మించి అత్యాచారానికి పాల్పడినట్లు మహిళలు దాఖలు చేసిన కేసులను కోర్టులు విచారించినప్పటికీ.. ఐపీసీలో దీనికి నిర్దిష్ట నిబంధన లేదు.ప్రస్తుతం పార్లమెంట్ ముందుకొచ్చిన ఈ బిల్లు ఇలా పేర్కొంది: 'ఎవరైనా, మోసపూరిత మార్గాల ద్వారా లేదా దానిని నెరవేర్చాలనే ఉద్దేశం లేకుండా ఒక మహిళను వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసి, ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకుంటే అత్యాచారం నేరం కింద పదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానా కూడా విధిస్తారు. ఇది లైంగిక నేరాల బాధితుల వాంగ్మూలాలను తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయడానికి, ఛార్జిషీట్‌లను దాఖలు, విచారణలను పూర్తి చేయడానికి కాల పరిమితులను విధించడం, అలాగే పరారీలో ఉన్న నేరస్థుల కోసం విచారణ నిర్వహించడం వంటి వాటిని కూడా అందిస్తుంది.ఈ బిల్లుపై సీనియర్ క్రిమినల్ లాయర్ శిల్పి జైన్ మాట్లాడుతూ ఈ నిబంధన చాలా కాలం గడిచిపోయిందని, అలాంటి నిబంధన లేకపోవడం వల్ల కేసులను నేరంగా పరిగణించడం లేదని అన్నారు. 'పెళ్లి చేసుకుంటానని చెప్పి వారితో సెక్స్‌లో పాల్గొనే పురుషులు మన దేశంలో మహిళలను దోపిడీకి గురిచేస్తున్నారని వాగ్దానం చేసే సమయంలో పురుషులకు పెళ్లి చేసుకునే ఉద్దేశం లేకుంటే అది నేరం' అని ఆమె పేర్కొన్నారు. అత్యాచార బాధితురాలు చనిపోయినా లేదా మతిస్థిమితం కోల్పోయినా దోషికి 20 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా జీవిత ఖైదు విధించబడుతుంది. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడే వ్యక్తికి తక్కువలో తక్కువగా 20 ఏళు కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది. గ్యాంగ్ రేప్ కేసుల్లో శిక్షను పెంచామని, ఇప్పుడు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష కూడా పడే అవకాశం ఉందని హోం మంత్రి తెలిపారు. '18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు సంబంధించిన కేసులలో ఉరిశిక్ష విధించబడుతుంది' అని ఆయన చెప్పారు.

# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే

అవుతారన్నారు. కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడతది మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి అక్కడ ఉండదన్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేనేత వారోత్సవాల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.చేనేతపై జీఎస్టీ విధించిన మోదీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కూడా మనం ఉండాలి. కేంద్రంలో తప్పకుండా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పడ్నతుందన్నారు. మన బలం లేకుండా ఎవరూ ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి అక్కడ ఉండదు. కేంద్రంతోని కొట్లాడే వాళ్లు కావాలి. కేంద్రం మెడలు వంచే నాయకుడు కావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ లాంటి నాయకుడు ఇక్కడ ఎవర్ని నిలబెట్టినా గెలిపించాలని కోరారు. పార్లమెంట్‌లో మన మాట నెగ్గించుకోవాలి. నెగ్గించుకోకపోతే మన నేతన్నల బతుకులు బాగు పడవు. మోదీ ఉన్నంతకాలం ఆయన ఆడిచ్చే డూడూ బసవన్నలు ఉన్నంతకాలం, ఢిల్లీకి బానిసలు ఉన్నంత కాలం పరిస్థితులు మారవన్నారు. తప్పకుండా మన పాత్ర ఢిల్లీలో ఉండాలి. కేసీఆర్ లాంటి దమ్మున్న దక్షత కలిగిన నాయకుడు రేపు కేంద్రంలో పాత్ర పోషించే పరిస్థితి రావాలి. రావాలంటే మీ ఆశీర్వాదం ఉండాలి. పద్మశాలి సోదరుల కోసం కోకాపేటలో రెండున్నర ఎకరాల స్థలంలో భవనం కట్టిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు, ఆలిండియా పవర్ లూమ్ బోర్డు, ఆలిండియా హ్యాండిక్రాఫ్ట్ బోర్డు రద్దు చేసిందని కేటీఆర్ విమర్శించారు. హౌసింగ్ కమ్ వర్క్ షెడ్డు కార్యక్రమాన్ని కూడా రద్దు చేసింది. పనికొచ్చే పథకాన్ని ఉంచకుండా రద్దు చేసింది మోదీ ప్రభుత్వం. 75 ఏండ్లలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని తప్పు ఈ ప్రధాని చేస్తున్నారు. చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ విధించిన దుర్మార్గమైన ప్రధాని మోదీ. మునుగోడు ఎన్నికల సందర్భంగా వేల సంఖ్యలో ఉత్తరాలు రాశాం. జీఎస్టీ ఎత్తేయాలని కోరాం. కేసీఆర్ కూడా చండూరు వేదికగా మోదీకి అభ్యర్థించారని కేటీఆర్ గుర్తు చేశారు. హ్యాండ్లూమ్, పవర్ లూమ్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. టెస్కోను బలోపేతం చేస్తున్నాం. సొసైటీకి ఎన్నికలు కావాలంటే వెంటనే పెడుతాం. మాకేం అభ్యంతరం లేదు. కార్మికులు బాగుపడాలనేది మా ఆలోచన. మనసున్న నాయకుడు మంచి సీఎం ఉంటే అన్ని పనులు అవుతాయి. రైతు రుణమాఫీ అవుతదా అనుకున్నారు. కేసీఆర్ కరోనా వల్ల నష్టపోయిండు రుణమాఫీ చేయడని కాంగ్రెసోళ్లు అనుకున్నారు. కేసీఆర్ మాటిచ్చిండు అంటే తప్పదు కాబట్టే 19 వేల కోట్లతో రెండోసారి రైతు రుణమాఫీ చేస్తున్నారు. చేనేత రుణమాఫీ కూడా ఇది వరకు చేశాం. మళ్లీ చేనేత రుణాల మాఫీ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు.

# మందుల పేర్లు స్పష్టంగా రాయాలి

ఉన్నారు. అయితే ఈ మందుల ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్యుల జేబుకు చిల్లు పడుతోంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవాల్సి ఉండటంతో నెల నెలా బడ్జెట్ భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రోగులకు జనరిక్ మందులనే రాయాలని డాక్టర్లకు సూచిస్తోంది. ప్రజలకు కూడా ఈ జనరిక్ మందుల వాడకంపై విస్తృత అవగాహన కల్పిస్తోంది. డాక్టర్లు కూడా ఈ జనరిక్ మందులనే రోగులకు రాయాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ జనరిక్ ఔషధాలు సాధారణంగా మెడికల్ దుకాణాల్లో దొరికే మందుల కంటే చాలా తక్కువ ధరకు లభిస్తాయి. ఫార్ములా ఒకటే ఉండి.. వాటిని ఉత్పత్తి చేసే కంపెనీలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే ఈ జనరిక్ మందులను తీసుకువచ్చి ప్రజలు అధిక ధరలకు మందులు కొనుగోలు చేసి.. ఆర్థికంగా మరింత ఇబ్బందుల్లో పడకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం గతంలోనే ఈ ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ జనరిక్ మందుల వాడకంపై ప్రజల్లో కూడా అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా రోగులకు జనరిక్ మందులనే సూచించాలని డాక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తూ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది.

వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు చౌకగా లభించే జనరిక్ ఔషధాలనే రాయాలని.. లేదంటే సదరు డాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించింది. అవసరమైతే వారి లైసెన్సును కూడా సస్పెండ్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దీనికి సంబంధించి నేషనల్ మెడికల్ కమిషన్ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ పేరుతో కొత్త నిబంధనలు జారీ చేసింది.దేశంలోని ప్రతి వైద్యుడు జనరిక్ మందులనే రోగులకు సూచించాలని 2002లో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు జారీ చేసింది. అయితే అలా కాకుండా ఇష్టం వచ్చిన మందులను రాసే వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది అందులో పేర్కొనలేదు. దీంతో డాక్టర్లు తమకు నచ్చిన మందులను రాయడంతో రోగుల జేబులు గుల్ల అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ నిబంధనల స్థానంలో ఎన్ఎంసీఆర్ఎంపీ నియమావళి-2023 అమల్లోకి తెచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ వెల్లడించింది. ఇందులో నిబంధనలను పాటించని వైద్యులపై తీసుకునే చర్యలను కూడా సవివరంగా పేర్కొన్నారు. దీని ప్రకారం ప్రతి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్ తమ వద్దకు వచ్చే రోగులకు జనరిక్ పేర్లతో ఔషధాలను రాయాలని అనవసర మందులు, అహేతుకమైన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ట్యాబ్లెట్లను సూచించకూడదని నిబంధనల్లో స్పష్టంగా పేర్కొన్నారు. వీటిని డాక్టర్లు ఉల్లంఘిస్తే హెచ్చరించడంతో పాటు వర్క్‌షాపులకు హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయనున్నారు. ఒకవేళ పదే పదే నిబంధనల ఉల్లంఘిస్తే ఆ వైద్యుడి లైసెన్సును సస్పెండ్ చేయనున్నట్లు కొత్త నిబంధనలు జారీ చేశారు.మరోవైపు వైద్యులు రాసే మందుల చీటీలో ఔషధాల పేర్లను క్యాపిటల్ అక్షరాల్లో రాయాలని జాతీయ వైద్య కమిషన్ తాజా నిబంధనల్లో పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తీ తన సంపాదనలో అధికభాగం ఆరోగ్యం కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. సాధారణ ఔషధాలతో పోలిస్తే జనరిక్ మందుల ధరలు 30 నుంచి 80 శాతం తక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే డాక్టర్లు జనరిక్ మందులను సూచించడం ద్వారా ఖర్చులు తగ్గి ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించినట్లవుతుందని నేషనల్ మెడికల్ కమిషన్ తాజా నిబంధనల్లో వెల్లడించింది.

# పొత్తులపై కీలక వ్యాఖ్యలు

వ్యాధులకు కేటీఆర్‌కు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. తాను ఉద్యమం చేసే సమయంలో కేటీఆర్ అమెరికాలో ఉన్నారన్నారు.తెలంగాణకు ద్రోహం చేస్తే ఉరి తీయడం, పిండం పెట్టడం తెలంగాణ సంస్కృతి అన్నారు. తెలంగాణ పదమే ఇష్టం లేక పార్టీ పేరు మార్చుకున్న కేసీఆర్‌కు తెలంగాణకు ఏం సంబంధమన్నారు. కేసీఆర్, నరేంద్ర మోదీ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

కిషన్‌రెడ్డి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పరిస్థితి ఏమిటో బండి సంజయ్‌ని అడిగితే బాగా చెప్తారన్నారు. ప్రజా కోర్టు తెలంగాణ కాంగ్రెస్ థీమ్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను సోనియాగాంధీ విడుదల చేస్తారని, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో జరిగే సభలో ఖర్గే పాల్గొంటారన్నారు. పొత్తుల అంశంపైనా రేవంత్ స్పందించారు. ఎన్నికలు వచ్చినప్పుడు పొత్తులపై చర్చిస్తామన్నారు. ఇప్పుడు ఎలాంటి చర్చలు లేవన్నారు. జాతీయస్థాయిలోనే పొత్తులపై చర్చలు ఉంటాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మారుస్తామన్నారు. ఏ పదవి లేకుండా ప్రజల కోసం అన్ని దశాబ్దాలు కొట్లాడిన వారు గద్దర్ మాత్రమే అన్నారు. గద్దర్ పేరు చిరస్థాయిగా నిలిచేలా చేస్తామని, ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం పెడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కవులు, కళాకారులకు ప్రభుత్వం తరపున గద్దర్ అవార్డులు ఇస్తామన్నారు.

# చిరు దాడిలో లక్షిత మృతి

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుత దాడిలో బాలిక మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని, ఇది చాలా విషాదకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక లక్షిత తల్లిదండ్రులతో కాకుండా నడకదారిలో పలుమార్లు ఒంటరిగా వెళ్లినట్లు తాము గుర్తించినట్లు తెలిపారు. నడకదారిలో మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, 500 సీసీ కెమరాలను త్వరలో ఏర్పాటు చేసి వన్యమృగాలు మూమెంట్స్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామన్నారు. దాడి ఘటనకు సంబంధించి అటవీశాఖ అధికారులతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేస్తామని చెప్పారు.దాడి చేసింది చిరుతా.? ఎలుగుబంటా.? మరేదైనా వన్యమృగమా.? అనేది స్పష్టత రాలేదని ధర్మారెడ్డి చెప్పారు. గాలి గోపురం నుండి నరసింహస్వామి గుడి వరకు భద్రత మరింత కట్టుదిట్టం చేస్తామని, ప్రతీ పది మీటర్లకు ఒక సెక్యూరిటీ గార్డును నియమిస్తామని తెలిపారు. చిన్నపిల్లలతో నడకదారిలో వచ్చే తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, మీ సంరక్షణలో పెట్టుకోవాలని సూచించారు, హై అలర్ట్ జోన్‌లో బోన్లు ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం రాత్రి 10 గంటల వరకు అలిపిరి నడకదారిలో భక్తులను అనుమతిస్తున్నామన్నారు. వన్యమృగాల సంచారం దృష్ట్యా అనుమతించే సమయాన్ని తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు ధర్మారెడ్డి పేర్కొన్నారు. అటు ఈ ఘటనపై ఏపీ ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. చిన్నారి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు బాలిక కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొద్దిరోజుల క్రితమే బాలుడు గాయపడ్డాడని, టీటీడీ మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఇప్పటి ఘోరం తప్పేదని వ్యాఖ్యానించారు. అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టి భక్తుల భయాన్ని తొలగించాలని సూచించారు.

## పథకాల కోసం లక్షల్లో దరఖాస్తులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం వద్ద మీ దరఖాస్తు ఉంది. ఎప్పటికైనా పరిష్కారం అవుతుందనే నమ్మకం ఉంది. ఆ దరఖాస్తు క్లియర్ అయితే లక్షల సాయం వస్తుంది. అంత కంటే ఇంకేం కావాలి.? ప్రభుత్వానికి మళ్లీ ఓటేయడానికి. ఇంత కంటే ఓటర్ ను ఎమోషనల్ చేసే ఆయుధం ఏమి ఉంటుంది.? వారి ద్గగర నుంచి తీసుకునే ఒక్క దరఖాస్తే ఓట్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పుడు తెలంగాణ సీఎం కేసీఆర్ అదే ఎమోషనల్ రాజకీయం చేస్తున్నారు. ఎంతగా అంటే కనీసం ముప్పై శాతం కుటుంబాల నుంచి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారు. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తేనే అందరికీ సాయం అందుతుందన్న అభిప్రాయం కల్పిస్తున్నారు. ఆ సాయం ఆషామాషీగా వందల్లో..వేలల్లో కాదు లక్షల్లో ఉంటుందని ఆశ కల్పిస్తున్నారు.

## అన్ని పథకాలకూ వరుసగా దరఖాస్తుల స్వీకరణ

రాజకీయం ఎలా చేయాలో కేసీఆర్‌కు బాగా తెలుసు. ఓటర్లను ఎలా ట్యాన్ చేయాలో ఆయనకు ఇంకా బాగా తెలుసని రాజకీయవర్గాలు విశ్లేషిస్తూ ఉంటాయి. కేసీఆర్ ఇప్పుడు స్కీములతో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపునకు పథకాలనే ఆధారంగా చేసుకుంటున్నారు. అయితే అవి అమలు చేస్తున్న పథకాలు కాదు అమలు చేయబోయే పథకాలు. వరుసగా పథకాన్ని ప్రకటించడం.. దరఖాస్తులు తీసుకోవడం కామన్ గా మారిపోయింది. అన్నీ లక్షలు ఇచ్చే పథకాలే. అవి కూడా ఉచితంగా అందుకే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. అన్నింటినీ కాదనుకుండా తీసుకుంటోంది ప్రభుత్వం. స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు రూ. మూడు లక్షలు ఇచ్చే గృహలక్ష్మి పథకాన్ని గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఈ ఎన్నికలకు ముందు దరఖాస్తులు తీసుకున్నారు. ఏకంగా పదిహేడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ దళిత బంధు, మైనార్టీ బంధు, బీసీ బంధు సహా అనేక పథకాల అప్లికేషన్లు తీసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల అప్లికేషన్ల గురించి చెప్పాల్సిన పని లేదు. అంటే ప్రతి కుటుంబాల్లో మూడు కుటుంబాలు ప్రభుత్వం వద్ద పథకం కోసం దరఖాస్తు చేసుకుని కేసీఆర్ సర్కార్ ఇచ్చే నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి.

## అన్నీ నేరుగా నగదు ఇచ్చే పథకాలు.. అప్పు కూడా కాదు ఉచితమే

కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు పూర్తిగా ఉచితమే. దళిత బంధు కింద ఒక్కో కుటుంబానికి రూ. పది లక్షలు ఇస్తారు. అది పూర్తిగా ఉచితం. ఒక్క రూపాయి కూడా లబ్ధిదారు వెనక్కి కట్టాల్సిన పని లేదు. అలాగే బీసీ బంధు, మైనార్టీ బంధు కూడా. ఒక్కో కుటుంబానికి లక్ష ఇస్తారు. అది కూడా అప్పు కాదు. గృహలక్ష్మి కింద రూ. మూడు లక్షలు ఇస్తారు. అంతా ఉచితమే. ఇలాంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న ఎవరికైనా ఆశ మిణుకు మిణుకు ఉంటుంది. ఆ డబ్బులు వస్తే అనే ఊహే వారిని గాల్లో విహరింప చేస్తుంది. కానీ అందరికీ ఎన్నికల్లోపు ఇవ్వడం సాధ్యం కాదు. ప్రతి నెలా కొంత మందికి ఇస్తామని ఆర్థిక మంత్రి హరీష్ రావు చెబుతున్నారు. ఇప్పటికే పథకాలు పంపిణీ ప్రారంభించారు. నియోజకవర్గానికి వంద నుంచి వెయ్యి మంది వరకూ ఎంపిక చేసి ఇస్తున్నారు. ప్రతీ నెలా ఇస్తారు ఎన్నికలు మరో మూడు నెలల్లో ఉన్నాయి. అంటే ఇంకా 90 శాతానికిపైగా మిగిలిపోతారు. మీకేం భయం వద్ద మన సర్కార్ కు ఓటేయండి ప్రభుత్వం మ్మూడో సారి అధికారంలోకి రాగానే ఇచ్చేస్తామంటారు. అప్లికేషన్ ప్రభుత్వం వద్ద పెట్టుకున్న ప్రతి ఒక్కరూ ఓటేయాల్సిందే. ఇదే కేసీఆర్ మాస్టర్ ప్లాన్.

### కానీ ప్రజల్లో అసంతృప్తి పెరిగితే మాత్రం మొదటికే మోసం.!

పథకాల లబ్దిదారులు ఎంతో ఆశగా ఉంటారు. కొంత మందికి ఇచ్చి తమకు ఇవ్వలేదని ఎన్నికల తర్వాత ఇస్తారన్న నమ్మకం లేకపోతే.. వారు రివర్స్ అవుతారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తారు. హైదరాబాద్‌లో భారీ వరదలు వచ్చినప్పుడుప్రతి ఇంటికి పది వేలు ఇస్తామన్నారు. ఇవ్వకుండానే గ్రేటర్ ఎన్నికలు పెట్టారు. ఎన్నికలు అవగానే ఇస్తామన్నారు. కానీ ప్రజలు నమ్మలేదు. భారీగా వరదలు వచ్చిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. ఇలాంటి అపనమ్మకం రిపీటైతే పూర్తిగా అంచనాలు తలకిందులు అవుతాయి.

# పాక్, చైనాలకు ఇక చుక్కలే

ఎత్తులో ఉంది. సరిహద్దుకు సమీపంలో ఉన్నందున ఎక్కువ బరువు సామర్థ్యం నిష్పత్తి దీర్ఘశ్రేణి క్షిపణులు, ఆయుధాలతో వేగంగా ప్రతిస్పందించే విమానాన్ని ఉంచడం వ్యూహాత్మకంగా ఉత్తమం.. మిగ్-29 ఈ ప్రమాణాలన్నింటినీ నెరవేరుస్తుంది దీని సాయంతో మేము రెండువైపుల నుంచి శత్రువులను ఎదుర్కోగలం' అని భారత వైమానిక దళ పైలట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ ఏఎన్ఐ వార్తా సంస్థతో చెప్పారు.కశ్మీర్ లోయను చాలా ఏళ్ల నుంచి రక్షిస్తున్న మిగ్-21 కంటే మిగ్- 29లో బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. 2019లో బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత ఉగ్రవాద శిబిరాలపై దాడి, పాక్ ఎఫ్-16లను కూల్చివేతలో కీలకంగా వ్యవహరించాయి. ఆధునీకరించిన మిగ్-29 గాలి నుంచి గాల్లోకి.. ఉపరితలం నుంచి గాల్లోకి ప్రయోగించే దీర్ఘ-శ్రేణి క్షిపణులు, ఆయుధాలు, అత్యవసర సమయంలో సాయుధ దళాల ఉపయోగానికి ప్రభుత్వం అందజేసిన శక్తివంతమైన ఆయుధాలు కూడా ఉన్నాయి. 'సరిహద్దుల్లో ప్రతిష్టంభన సమయాల్లో శత్రు విమానాలను ఛేదించగల సామర్థ్యం కూడా ఈ యుద్ధ విమానాలకు ఉంది' అని అధికారులు తెలిపారు. పైలట్ స్క్వాడ్రన్ లీడర్ శివమ్ రాణా మాట్లాడుతూ అప్‌గ్రేడ్ చేసిన విమానం నైట్ విజన్ గాగుల్స్‌తో రాత్రిపూట పనిచేయగలదని, గాల్లోనే ఇంధనం నింపే సామర్థ్యం కారణంగా దీర్ఘకాలిక శ్రేణిని కలిగి ఉంటుందని చెప్పారు.'ఇంతకు ముందు లేని గాల్లో నుంచి భూమిపైకి ప్రయోగించే ఆయుధాలను కూడా వీటికి చేర్చాం. ఈ విమానాలను నడిపే భారత వైమానిక దళం ఎంపిక చేసి పైలట్లే దీనికి అతిపెద్ద సామర్థ్యం' అని ఆయన చెప్పారు. మిగ్-29లను ఈ ఏడాది జనవరిలో శ్రీనగర్ ఎయిర్ బేస్‌కి తరలించగా.. లడఖ్ సెక్టార్‌తో పాటు కశ్మీర్ లోయలో విస్తృతంగా ప్రయాణించాయి. ఒకవేళ, చైనా గగనతల ఉల్లంఘనకు ప్రయత్నిస్తే మొదట ప్రతిస్పందించే భారత సైన్యం యుద్ధ విమానాల్లో ఇవి ఒకటి. 2020 నాటి గాల్వాన్ ఘర్షణ తర్వాత చైనా నుంచి ఎదురయ్యే ముప్పును ఎదుర్కొడానికి లడఖ్ సెక్టార్‌లో మోహరించిన మొదటి విమానం మిగ్ -29. అప్పటి నుంచి అలాంటి అనేక ప్రయత్నాలను ఈ విమానం అడ్డుకుంది.

# దండుపాళ్యం బ్యాచ్‌లా వాలంటీర్ల వ్యవస్థ

ప్రశ్నించారు. తనకు విధించిన ఆంక్షలను వాలంటీర్లకు విధిస్తే అరాచకాలు ఉండవని తెలిపారు. శనివారం పెందుర్తి నియోజకవర్గంలోని సుజాతనగర్ ప్రాంతంలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలు కుటుంబాన్ని పవన్ కళ్యాణ్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లపై నిప్పులు చెరిగారు. ఒంటరి మహిళలను వాలంటీర్లు టార్గెట్ చేస్తున్నారని ఇప్పటికే చెప్పానని, ఇవన్నీ కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో కూడా ఒంటరి మహిళను వాలంటీర్ గర్భవతిని చేశాడని, వైసీపీ నేతలు కనీసం పరామర్శించడానికి కూడా వెళ్లలేదని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో 155 మంది చిన్నపిల్లలు అదృశ్యం అయ్యారని, అస్సలు లాండ్ ఆర్డర్ బాగలేదని చెప్పారు.తనకు ఆంక్షలు విధిస్తారని, తప్పు చేసే వారికి మాత్రం ఆంక్షలు ఉండడం లేదని పవన్ విమర్శించారు. పోలీసులను సక్రమంగా విధులు నిర్వహించుకోనివ్వడం లేదని, పిల్లలు, పెద్దవారిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. వరలక్ష్మిని హతమార్చిన నిందితుడికి శిక్ష పడేవరకు జనసేన అండగా ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీ కుటుంబానికే రక్షణ లేదని, ఎంపీ సొంత కుటుంబంపై దాడి జరిగితే దిక్కుమక్కు లేదని ఆరోపించారు.

ఎంపీ ఎందుకు భయపడతున్నావు? అనుమానం ఉన్న వ్యక్తులపై పోలీసులకు తెలియజేయండి అని సూచించారు. ఏపీలోని శాంతి భద్రతలపై కేంద్రానికి తెలియజేస్తానన్నారు. నవరత్నాల కోసం ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ సైన్యం ప్రజల ప్రాణాలను తీస్తే ఎలా? అని ప్రశ్నించారు. పాస్‌పోర్ట్ కావాలంటేనే పోలీస్ వెరిఫికేషన్ ఉంటుందని, అలాంటిది వాలంటీర్లను తీసుకునేటప్పుడు వెరిఫికేషన్ ఉండదా? అని ప్రశ్నించారు.



# నిరాశాజనకంగా భోళాశంకర్ కలెక్షన్లు

మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ సినిమా శుక్రవారం రోజు గ్రాండ్ గానే విడుదలయింది. ఇక ఈ సినిమాకు విడుదల కంటే ముందే కాస్త తక్కువ అంచనాలు ఏర్పడ్డాయి. ముందుగా ట్రైలర్ సాంగ్స్ టీజర్ ఏది కూడా అనుకున్నంత స్థాయిలో అయితే పాజిటివ్ బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ఇక ఈ సినిమాకు సంబంధించిన బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ ఏ విధంగా ఉంటాయి అనే చర్చ ముందు రోజు నుంచి కొనసాగుతోంది. సినిమా టాక్ అయితే చాలా దారుణంగా రావడంతో తప్పకుండా ఆ ప్రభావం బాక్సాఫీస్ పై పడుతుంది అని అందరూ ఉహించిందే. ఇక మొదటి రోజు ఈ సినిమా ఎలాంటి షేర్ కలెక్షన్స్ అందుకుంది అనే వివరాల్లోకి వెళితే, ఏరియాలో వైజ్ గా కలెక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి. నైజాం ఏరియాలో 4.51 కోట్లు, సీడేడ్ లో 2 కోట్లు, ఉత్తరాంధ్రలో 1.84 కోట్లు, ఈస్ట్ లో 1.32 కోట్లు, వెస్ట్ లో 1.85 కోట్లు, గుంటూరులో 2.08 కోట్లు, కృష్ణ ఒక కోటి, నెల్లూరులో 73 లక్షలు వచ్చాయి. ఇలా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో భోళా శంకర్ సినిమా మొదటిరోజు 15.38 కోట్లు షేర్, 22.20 కోట్లు గ్రాస్ రాబట్టింది. ఇక కర్ణాటక అలాగే రెస్ట్ ఆఫ్ ఇండియా చూసుకుంటే అటు నుంచి కోటికి పైగానే షేర్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక ఓవర్సీస్ లో భోళా శంకర్ 1.95 కోట్లు మాత్రమే రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా అందుకున్న కలెక్షన్స్ 18.38 కోట్లు షేర్, 28.54లో గ్రాస్ మాత్రమే. ఈ మధ్యకాలంలో మెగాస్టార్ చిరంజీవి సినిమాలలో అతి తక్కువ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో భోళా సినిమా టాప్ లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా చేసిన ప్రీ రిలీజ్ బిజినెస్ 79.60 కోట్లు. ఇక బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కావాలి అంటే సినిమా తప్పనిసరిగా 80 కోట్లకు పైగానే షేర్ కలెక్షన్స్ అందుకోవాలి. కానీ మొదటి రోజు చాలా తక్కువగా ఈ సినిమా 18 కోట్ల రేంజ్ లోనే షేర్ కలెక్షన్స్ రాబట్టింది అంటే ఇంకా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ కావాలి అంటే 62.12 కోట్లు రాబట్టాలి. శనివారం ఆదివారం ఎంతో కొంత సినిమాకు కలెక్షన్స్ అయితే వస్తాయి. కానీ మొదటి రోజు వచ్చినంత రాకపోవచ్చు. ఇక సోమవారం నుంచి అసలు పరీక్ష మొదలవుతుంది. మరి మిగతా 60 కోట్లలో సినిమా ఎంతవరకు వెనక్కి తీసుకు రాగలుగుతుందో చూడాలి.



## కలుక్షన్లలో దూసుకుపోతున్న జైలర్

రెండు రోజుల కిందట రిలీజైన జైలర్ సినిమాతో రజనీ మాములు కంబ్యాక్ ఇవ్వలేదు. గాయపడిన సింహం నుంచి వచ్చే శ్వాస గర్జన కన్నా భయంకరంగా ఉంటుంది అనే రేంజ్‌లో సూపర్ స్టార్ జైలర్‌తో బౌన్స్ బ్యాక్ అయ్యాడు. ఒక్క తమిళంలోనే కాదు తనకు సాలిడ్ మార్కెట్ ఉన్న తెలుగులోనూ మాస్ కంబ్యాక్ ఇచ్చాడు. పైగా శుక్రవారం రిలీజైన భోళా అటు ఇటుగా రివ్యూలు తెచ్చుకోవడంతో ఈ సినిమాకు తెలుగులో సాలిడ్ రేంజ్‌లో కలెక్షన్‌లు వస్తున్నాయి. తొలిరోజే దాదాపు ఇక్కడ రూ.15 కోట్లు కొల్లగొట్టి చాలా రోజుల తర్వాత టాలీవుడ్‌లో తన క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో నిరూపించాడు. ఇక ఈ సినిమాలో రజనీకు సమానంగా ఎలివేట్ అయిన మరో రెండు పాత్రలు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్. పేరుకు గెస్ట్ అప్పియరెన్సే అయినా.. వీళ్ల చూపిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. వీళ్ల ఎంట్రీకి ఈలలు గోలలతో థియేటర్‌లు దద్దరిల్లిపోయాయి. కాగా అలాంటి ఓ పవర్ ఫుల్ రోల్ కోసం నెల్సన్, బాలయ్యను అనుకున్నాడట. కానీ కథానుగుణంగా ఆ క్యారెక్టర్‌ను సరిగ్గా డిజైన్ చేయలేకపోవడంతో ఆయన్ను సంప్రదించలేక పోయానని నెల్సన్ స్వయంగా చెప్పాడు.

అంతేకాకుండా భవిష్యత్తులో బాలయ్యతో సినిమా కూడా చేస్తానేమో అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో రజినీ రిటైర్డ్ పోలీస్ అధికారిగా కనిపించాడు. ఓ వైపు పదేళ్లుగా సాలిడ్ హిట్టు లేని రజనీకి, మరో వైపు బీస్ట్‌తో భారీ ఎ÷-లాప్ మూటగట్టుకున్న నెల్సన్‌కు ఈ సినిమా మంచి కంబ్యాక్ అయింది.జైలర్ తొలిరోజే దాదాపు రూ.90 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టింది.

ఇక రెండో రోజు రూ.60 కోట్లు కలెక్ట్ చేసి మొత్తంగా రెండు రోజుల్లోనే రూ.150 కోట్ల క్లబ్‌లోకి అడుగపెట్టి ఔరా అనిపించింది. తెలుగులోనూ ఈ సినిమా వండర్స్ క్రియేట్ చేస్తుంది. రెండు రోజుల్లోనే పాతిక కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు సాధించి బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుంది. ఇక శని, ఆది వారాలతో ఈ సినిమా డిస్ట్రిబ్యూటర్‌లకు కళ్లు చెదిరే లాభాలు ఖాయమని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

## ఓటిటిలోకి వవచ్చేసిన ఆదిపురుష్

బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్-పాన్ ఇండియా హీరో ప్రభాస్ కాంబోలో వచ్చిన మైథలాజికల్ ఫిల్మ్ ఆదిపురుష్ భారీ డిజాస్టర్ ను అందుకున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసినప్పటి నుంచి పూర్తి సినిమా రిలీజై ఫుల్ రన్ టైమ్ ఆడేంతవరకు ఎన్నో విమర్శలను అందుకుని భారీ ట్రోలింగ్ కు గురైంది. అలానే ఏదో ఒక




వివాదంలో చిక్కుకుంటూనే ఉంది. మరీ ముఖ్యంగా చెప్పాలంటే ఈ చిత్ర దర్శకుడు సినిమా గురించి తనను తాను ఎంత సమర్థించుకున్నా.. నెటిజన్లు, సినీ ప్రియులు ఆయన్ను ఓ ఆటాడేసుకున్నారు. సోషల్ మీడియాలో ఫుల్ ట్రోల్ చేస్తూ విమర్శిస్తూనే ఉన్నారు. దీంతో ఆయన చాలా రోజుల నుంచి సోషల్ మీడియాలోనూ సైలెంట్ అయిపోయారు.

అయితే తాజాగా ఈ భారీ చిత్రం ఎలాంటి ప్రచారం లేకుండా, హడావిడి చేయకుండా ఆగస్ట్ 11 అర్ధరాత్రి నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ వెర్షణ్ ప్రైమ్ లో అందుబాటులో ఉండగా.. హిందీ వెర్షన్ మాత్రం నెట్ ఫ్లిక్స్ కు స్ట్రీమింగ్ అవుతోంది. దాదాపు రూ.550కోట్ల బ్జడెట్ తో రూపొందిన గ్రాండియర్ మూవీ.. ఎలాంటి పబ్లిసిటీ లేకుండా రావడంతో అందరూ షాక్ అవుతున్నారు. అయితే ఇలా సైలెంట్ గా ఈ సినిమాను వదలటానికి.. సినిమా భారీ డిజాస్టర్, విమర్శలు, వివాదాలు కారణమనే చెప్పాలి. ముఖ్యంగా ఔం రౌత్ అయితే.. సింపుల్ గా.. ప్రైమ్ లో ఆదిపురుష్ స్ట్రీమింగ్ అవుతోంది చూడండి అంటూ ఓ ట్వీట్ చేసి ఊరుకున్నారు. పైగా పోస్ట్ కింద కామెంట్స్ సెక్షన్ ను డిజేబుల్ చేశారు. కేవలం ట్రోలర్స్ దెబ్బకు భయపడే ఇలా చేసి ఉంటారని అందరూ అనుకుంటున్నారు. ఈ చిత్రంపై కోర్టులో ఎన్నో కేసులు కూడా నమోదయ్యాయి. అవి చాలా వరకు పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ సమయంలో సినిమా రిలీజ్ కు స్టే వచ్చే ప్రమాదం కూడా ఉండటంతో.. మూవీటీమ్.. ఎటువంటి పబ్లిసిటీ చేయకుండా ఓటిటిలో రిలీజ్ చేసేశారని బాలీవుడ్ వర్గాల ఇన్ సైడ్ టాక్.



## కన్నడ సినిమా డబ్బింగ్

కన్నడంలో సూపర్ హిట్ అయిన కేజీఎఫ్, కాంతార సినిమాల తర్వాత అదే రేంజ్ లో విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రం 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే'. ఈ సినిమా తక్కువ సమయంలోనే రికార్డు స్థాయి వసూళ్లు సాధించి అన్ని భాషల ఇండస్ట్రీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించడంతో పాటు జాతీయ మీడియా దృష్టిని కూడా ఆకర్షించింది. ఈ సినిమా రీమేక్ రైట్స్ అన్ని భాషల్లో కూడా హాట్ కేక్ మాదిరిగా అమ్మడు పోయింది. తెలుగు లో రీమేక్ కు ప్రముఖ ఫిల్మ్ మేకర్స్ హడావుడి చేశారు. కానీ రీమేక్ ల విషయంలో ఈ మధ్య కాలంలో ఉన్న విమర్శలు వస్తున్న ఫలితాల నేపథ్యంలో రీమేక్ కంటే డబ్బింగ్ చేసి విడుదల చేయడం ఉత్తమం అనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలను ఎలా అయితే డబ్ చేసి విడుదల చేయడం జరిగిందో హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే సినిమాను కూడా రీమేక్ కాకుండా డబ్బింగ్ చేసి విడుదల చేయాలని భావిస్తున్నారట. ఇప్పటికే డబ్బింగ్ పనులు పూర్తి చేసిన ఈ సినిమాకు హాస్టల్ కుర్రాళ్లు అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేశారని కూడా సమాచారం అందుతోంది. తల్లిదండ్రులకు దూరంగా ఉండే హాస్టల్ కుర్రాళ్ల ఎమోషన్స్ ను చక్కగా చూపించిన సినిమా ఇది. తెలుగు లో రీమేక్ చేస్తే ఆ ఫీల్ మిస్ అయ్యే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో రీమేక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. డబ్బింగ్ చేసినా కూడా ఈజీగా పాతిక కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.

కుర్రాళ్లకు బాగా కనెక్ట్ అయ్యే ఈ సినిమాను తెలుగు లో ఆగస్టు 25వ తారీకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. అయితే అదే రోజు పెద్ద సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. దాంతో వచ్చే వారంలోనే విడుదల అయితే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు విడుదల అయినా కూడా ఈ సినిమా కంటెంట్ యూత్ ఆడియన్స్ కి ముఖ్యంగా స్టూడెంట్స్ కి మరియు తల్లిదండ్రులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ అంటున్నారు. తెలుగు లో ఈ హాస్టల్ కుర్రాళ్లు రావడం కన్ఫర్మ్ అయింది కానీ రీమేక్ గా కాకుండా డబ్బింగ్ తో రాబోతున్నారు.

# రోడ్డు మధ్యలో శిలాఫలకమా.?

## మీ ఆలోచనలకు హ్యాట్సాఫ్

**- ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమా.? - ప్రజల ప్రాణాలతో చెలగాటమా.?**

**- శిలాఫలకం ఖరీదు లక్షల్లోనేనా.?**

**- ప్రజల సొమ్ము ఇలా దుర్వినియోగం చేయడం అవసరమా.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇంజనీరింగ్ అధికారుల ఆలోచనలు ఒక్కొక్కసారి అర్థరహితంగా ఉంటాయి. ఎక్కడ ఏం చేయాలో కూడా వాళ్లకు తెలియదు. ప్రజల సమస్యలపై కనీస అవగాహన కూడా ఉండదు లక్షల్లో జీతాలు తీసుకుంటారు ఏ పని ఎలా చేయాలో తెలియదు. ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి రోడ్లు, ఫుట్ పాత్ లు, బ్రిడ్జిలు నిర్మిస్తుంటే నాణ్యత మాట దేవుడెరుగు కనీసం ప్రయాణికులు సుఖంగా ప్రయాణించే పరిస్థితి లేకుండా పోయింది. ఒక పక్క అతుకుల రోడ్లు వెక్కిరిస్తుంటే నాణ్యత మాత్రం నాకు సంబంధం లేదు అన్నట్లుగా మారింది. ఏది ఏమైనా ప్రభుత్వ సొమ్మును తినే భాగ్యం అధికారులకు కాంట్రాక్టర్లకే ఉంది. విద్యానగర్ నుండి లోయర్ ట్యాంక్ బండ్ వరకు ఏర్పాటుచేసిన స్టీల్ బ్రిడ్జి త్వరలో ప్రారంభోత్సవం జరగబోతుంది. అయితే శిలాఫలకం ఏర్పాటు మాత్రం విచిత్రంగా మారింది ఇందిరా పార్కు వద్ద బ్రిడ్జి దిగే సమయంలో శిలా ఫలకం ఏర్పాటు చేయడం ఏమిటని వాహనా దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేస్తే వాహనాదారులకు ఇబ్బంది కలుగుతుందన్న కనీస అవగాహన కూడా అధికారులకు లేకపోవడం బాధాకరమన్నారు. అయినా వాహనాలు స్పీడుగా దిగే సమయంలో ఎవరు శిలాఫలకాన్ని చూస్తారు అధికారుల విజ్ఞతకే తెలియాలి. గత ప్రభుత్వాలలో బ్రిడ్జ్ పక్కన దానికి ఆనుకొని శిలాఫలకాలు ఏర్పాటు చేసేవారు కానీ ప్రస్తుతం మాత్రం రోడ్డు పైనే శిలాఫలకాలు ఏర్పాటు చేస్తూ తమ గొప్పను చాటుకుంటున్నారు ప్రజాప్రతినిధులు అధికారులు. ఇంకా నయం మన అధికారులు అతి ఉత్సాహానికి పోయి బ్రిడ్జి మధ్యలో ఏర్పాటు చేయలేదు సంతోషం అంటూ వాహనదారులు హేళన చేస్తున్నారు. ఎంతైనా ఆధునిక ఇంజనీరింగ్ అధికారులు కదా ఆలోచనలు ప్రణాళికను ఇలాగే ఉంటాయి నాణ్యతకు మాత్రం ప్రాధాన్యత అసలే ఇవ్వరు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంలో అనేక అవకతవకలు ఉన్నాయని నాణ్యత కూడా అంతంత మాత్రమే ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. బ్రిడ్జ్ ప్లానింగ్ కూడా సరిగ్గా లేదని భవిష్యత్ తరాలకు ఆశించినంతగా ఉపయోగపడదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు, పాలకులు శిలాఫలకం ఎక్కడైనా ఏర్పాటు చేసుకుంటారు వాళ్లకు నచ్చిన దగ్గర వాహనాదారులే చూసుకొని వెళ్లాలి ఎందుకంటే ప్రమాదం జరుగుతే వాహనాదారులే కదా నష్టపోయేది అధికారులు పాలకులు కారు కదా అన్నది వాళ్ళ ఆలోచన అయి ఉండవచ్చు.?

# ట్రాఫిక్ కష్టాలు తీరవా.?

**- ట్రాఫిక్ జామ్ లతో నరకయాతన**
**- ఎందుకు ఈ ప్రాంతం వైపు ఇంత చిన్నచూపు**
**- ఈ సమస్యపై దృష్టి పెట్టండి ప్రజల కష్టాలు తీర్చండి**



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహనగరాన్ని నేనే కట్టానని ఒకరు, ప్రపంచ పటంలో నేనే పెట్టానని మరోకరు, హైదరాబాద్ ను డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తాననే నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలన్ని నీటిమీద రాతలుగానే మిగిలిపోతున్నాయి.ఇక విషయానికి వస్తే చంద్రాయన్ గుట్ట, మిధాని, సంతోష్ నగర్, సైదాబాద్ వైపు నుండి నగరంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి అత్యంత భయానకంగా మారి వాహణదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఎస్.అర్.డి.పి నిధులతో రూ 523.3 కోట్లతో 3.382 కిలోమీటర్ల మేర ఒవైసి మెడికల్ కాలేజి నుండి నల్గోండ చౌరస్తా వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టగా దీనికి 153.37 కోట్లను భూసేకరణ కోసం వెచ్చించి 2020 జులై నెలలో రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఅర్ శంకుస్థాపణ చేసారు. అయితే ఈఫ్లైఓవర్ 2023 వరకు అందుభాటులోకి రావలసి ఉన్నను దాదాపు ఐదు సంవత్సరాల నుండి నత్తనడకన పనులు సాగడంతో నేటికి కేవలం 20 శాతం పనులు కూడా పూర్తికాకపోగా,నిధుల కొరత కారణంగా పనులు పూర్తిగా నిలిచిపోయాని సమాచారం. దీంతో రోడ్డుపై పిల్లర్ల నిర్మాణం మద్యలోనే అగిపోవడంతో రోడ్డు ఇరుకుగా మరిడంతో పాటు దారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహణాల రాకపోకలకు మరీ ఇబ్బందికరంగా మారింది. ఇక ఫిల్లర్ల నిర్మాణానికి తీసిన భారీ గుంతలను సైతం సరిగా పూడ్చక పోవడం వల్ల ఇటీవల భారీ వాహణాలు ఈ గుంతల్లో పడడం గమనార్హం. శ్రీశైలం అచ్చంపేట , కల్వకుర్తి, తో పాటు నాగార్జున్ సాగర్. ఇబ్రాహీంపట్నం తదితర ప్రాంతాల నుండి వేలాది వాహణాలలో నగరానికి వచ్చే వారు ఈ ట్రాఫిక్ చక్రం బంధంలో చిక్కుకుని నరకాన్ని అనుభవిస్తున్నారు. ఇదిలా ఉండగా నల్గొండ చౌరస్తాలో పరిస్థితి మరీ దారుణం శ్రీశైలం వైపు నుండి వచ్చే వాహణాలు, విజయవాడ వైపు నుండి వచ్చే వాహణలు ఇక్కడే కలవడంతో ఈ సర్కిల్ నుండి చాదర్ ఘాట్ బ్రిడ్జి దాటే వరకు ఒక గంట సమయం పడుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.దీనికి తోడు యూటర్న్ ల వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇక ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహణధారుల ఇబ్బందులకు చెక్ పెట్టాల్సిన ట్రాఫిక్ పోలీసులు పోటో గ్రాఫర్ల అవతారమెత్తి ప్రభుత్వానికి ఆర్థిక వనరులను సమకూర్చే భారీ భాధ్యతలను భుజాలకెత్తు కోవడంతో ట్రాఫిక్ సమస్యలు వర్ణణాతీతంగా మారాయి. ఇక కోఠి మెటర్నిటి ఆస్పత్రి వద్ద మరో చరిత్ర ఆస్పత్రి ప్రధాన గేటుకు ఇరువైపులా టూవీలర్ పార్కింగ్ ఏర్పాటు చేయడంతో ఇక్కడ వాహణలను నడపడం ఒక యుద్దంగా మారింది. అసలే ఈ సర్కిల్ ఎంతో



రద్దిగా ఉండడంతో వాహణదారులకు ఇబ్బందికరంగా ఉండేది. దాట్లో ఇక్కడ పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పుండుపై కారం చల్లునట్లుగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వచ్చే అంబులెన్స్ లకు ఆస్పత్రిలోకి వెళ్ళేందుకు కూడా ఇబ్బందికరంగా మారింది. సారూ, ఎక్కడెక్కడో కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణానికి శరవేగంగా ప్రణాళికలు రచిస్తు ముందుకు సాగుతున్న మీరు మా సైదాబాద్ ఫ్లైఓవర్ ను మరిచిపోయారా.? ఫ్లైఓవర్ నిర్మాణమని ఉన్న దానిని అస్తవ్యస్తంగా మార్చి నిధుల లేమి సాకుతో మద్యలోనే మంగళం పాడి ఈ ప్రాంత ప్రజలకు నరకం చూపి కొత్త ఫ్లైఓవర్ పై దృష్టి పెట్టే ముందు మద్యలోనే ఆగిపోయిన సంతోష్ నగర్ - మలక్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన భాధ్యతను గుర్తుచేసుకోవాలి. మేము మీ హైదరాబాద్ వాళ్ళమే, మేము మీకు ఓట్లు వేశాము, మేము ట్యాక్స్ లు కడుతున్నాము, మీరుండే ప్రాంతాలంత అభివృద్ధి చేయకున్నను కనీసం వాహణదారులకు ఇబ్బందులు లేకుండా రహదారులను వేస్తే చాలు. కాన్వాయ్ లలో తిరిగే మీకు మా కష్టాలెలా తెలుస్తాయి. జర మా వైపు కూడా దృష్టి సారించండి మహప్రభో.

# ఎన్నికల వేదికలుగా గణేష్ నవరాత్రులేనా.?

**- టికెట్ కోసం నేతల ముమ్మర ప్రయత్నాలు**
**- పండగలు, ప్రత్యేక సందర్భాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న నాయకులు**
**- పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయానికి రంగం సిద్ధం - బోనాల జాతరలో నాయకుల ఎన్నికల హడావుడి**
**- ఇక గణేష్, దుర్గా నవరాత్రులపై దృష్టి కేంద్రీకరించిన నాయకులు - ఓటర్లకు గాలం వేసే ప్రణాళికలు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రోజు రోజుకు ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ నాయకులలో తీవ్ర వత్తిడి పెరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో తమ రాజకీయ మైలేజీ కోసం,అటు పార్టీ పెద్దలను, ఇటు ఓటరు దేవుళ్లను ఆకర్షించేందుకు నేతలు తంటాలు పడుచున్నారు. కలిసొచ్చే అన్ని అవకాశాలను అందిపుచ్చుకోని సద్వినియోగం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. రానున్న సార్వత్రక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్న పలు పార్టీల నాయకులు ప్రతి సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పండుగలు, ప్రత్యేక వేడుకలకు ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారు. ఇప్పటి వరకు ఆషాఢమాసం నేపథ్యంలో బోనాల జాతరను తమ ప్రచారాల కోసం ఉపయోగించుకున్నారు. ఆలయాల వద్ద ఏర్పాట్లు, ఆర్థిక సాయాలతో జనం మధ్య తిరిగుచు తమ ఉనికిని చాటుకున్నారు. అయితే బోణాల ఉత్సవాలను సద్వినియోగం చేసుకోలేక పోయిన వారితో పాటు పాతవారు కూడా రానున్న గణేశ్, దేవీ నవరాత్రి ఉత్సవాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రణాళికలు రచించుకుంటున్నారు.

### విరాళాల వెల్లువ..

మరికొన్ని నెలల్లో రానున్న ఎన్నికలో పాల్గోనేందుకు సిద్ధమవుచున్న సిట్టింగులతో పాటు టికెట్లు ఆశిస్తున్న నాయకులు బోనాల పండుగను పురస్కరించుకుని పోటీ పడి దేవాలయాల నిర్వాహణకు ఆర్థిక సహకారంగా రూ. 5వేల నుంచి రూ.50వేల వరకు విరాళాలుగా ఇస్తున్నారు. అలాగే బోనాల సందర్భంగా నిర్వహించే ఫలహార బండ్ల ఊరేగింపు మండళ్ళతో పాటు యువజన సంఘాలకు సైతం విరాళాలు అందజేసి ఎన్నికల్లో తమకు అండగా ఉండాలంటు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు దగ్గరయ్యేందుకు తాపత్రయ పడడం గమనార్హం. అలాగే బోనాల వేడుకలు జరిగే దేవాలయాలకు ఆర్థిక సహకారం అందించిన నేపద్యంలో వాటి పరిసర ప్రాంతాలలో ప్రతిగా తమ ఫొటోలతో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాల్సిందిగా షరతులు విధించి అవి అమలు జరిగేలా జాగ్రత్తలు తీసుకోవడం విడ్డూరంగా మారింది. ఇక త్వరలో గణేష్, దుర్గాదేవి నవరాత్రులు రానున్న నేపద్యంలో ఈ ఉత్సవాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకుని సద్వినియోగం చేసుకోవడంపై నాయకులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకుంటున్నారని సమాచారం.

### లెక్కల్లో నేతలు - గణేష్ నవరాత్రులే ప్రధాన వేదికగా ఎన్నికల వ్యూహాలు.

బోనాల జాతరలో లక్షలు ఖర్చు చేసిన నేతలు ఇప్పుడు కాలనీలపై పూర్తి స్థాయి దృష్టి సారిస్తున్నారు. బోనాల ఉత్సవాలలో మిస్సయిన ప్రాంతాలను గుర్తించి ఈ గణేష్ నవరాత్రులలో కవర్ చేస్తు ప్రజలకు మరింత దగ్గరయ్యే విధంగా గణేష్ నవరాత్రులను తమ అనుకూల వేదికగా మార్చుకోవాలని ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీ. అయితే ముఖ్యంగా హైదరాబాద్ మహనగరంలో ప్రజలు చిన్న చిన్న గల్లీలు, ప్రధాన కూడళ్లు, కాలనీలు, బస్తీలు ఇలా ఎక్కడ చూసినా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి తమ శక్త్యానుసారం నవరాత్రుల పూజలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఆబాల గోపాలం భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి వేడుకలను తమ ఎన్నికల ప్రచారాలకు వాడుకోవడమెలా అన్నదానిపై రాజకీయ నాయకులు వ్యూహ రచనలు చేసుకోవడంలో తీరిక లేకుండా శ్రమిస్తున్నారని సమాచారం. దీనిలో భాగంగా తమ నియోజక వర్గాలలో ఎన్ని మండపాలు ఏర్పాటవుతాయి, ఎన్ని విగ్రహాలు కొలువుదీరుతాయి వాటిలో చిన్నవి ఎన్ని, పెద్దవి ఎన్ని, వాటికి నిర్వాహకులు పెట్టే ఖర్చు, తాము దేనికి ఎంత మొత్తం విరాళంగా ఇవ్వవచ్చు, ప్రత్యర్థి వారిచ్చే ఆర్థిక సహకారం వంటి అంశాలపై దృష్టి సారించి, ఏ మండపానికి ఎంత ఇస్తే తమకు ఎంత మైలేజీ వస్తుందనే తదితర అంశాలపై లెక్కలు వేసుకుంటుండడం విశేషం. ఆయా ప్రాంతాల్లోని తమ అనుచరులను రప్పించుకుని వారి ద్వారా పూర్తి సమాచారం సేకరించే పనిలో ఆశావహులు, నిమగ్నమయ్యారని విశ్వాసనీయ సమాచారం

# మధ్యవర్తుల జోక్యం తో నిజమైన లబ్ధిదారులు

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పొందలేకపోతున్నారు



**భద్రాచలం (ప్రశ్న న్యూస్ )**స్థానిక మనుబోతుల చెరువులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు గత ఐదు రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్నము. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్నప్పటికీ దేశంలోని పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, ఈ 75 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల నిర్మాణం కోసం అనేక ప్రత్యేక పథకాలు ప్రకటించినప్పటికీ లక్ష్యాలను దించడంలో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పేదల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తాము అని హామీ ఇచ్చిన ప్రభుత్వం పేద ప్రజల కి ఇల్లు నిర్మించి ఇవ్వడంలోనూ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే విషయంలోను విఫలం అయ్యారని, నిర్మాణం పూర్తయిన ఇళ్ల కేటాయింపులలో అవకతవకలు నిర్మాణ నాణ్యత లోపాలలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వలన పథకం యొక్క అసలు లక్ష్యం దెబ్బతిన్నదని, రాజకీయ నాయకుల, దళారుల, మధ్యవర్తుల జోక్యం వలన నిజమైన అభ్యుదారులు ఇల్లు పొందలేకపోతున్నారని ఆవేదనతో భద్రాచలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు ఎవరి జోక్యం లేకుండా నేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆగస్టు 15న లబ్ధిదారులు తీసుకుని నిర్ణయానికి ప్రభుత్వమే బాధ్యత ఇస్తుందని,పేద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు చేస్తున్న పోరాటానికి రాజకీయ ప్రజాసంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలవాలరాజా పెరియార్ తెల్లం సమ్మక్క మేకల లత కొచ్చర్ల కుమారి గద్దల కృష్ణవేణి మిర్యాల రమాదేవి కొప్పుల నాగమణి గుండె సుహాసిని బానోతులక్ష్మి కృష్ణవేణి ఇల్లందుల హేమలత మేరీ సమత స్వప్న గట్టు కాంతారావు హనుమంతు పెదబాబు బాబా పద్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుతో పాటు మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర



**ఢిల్లీ (ప్రశ్న న్యూస్ ):** ఢిల్లీ సర్వీసుల బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు లోక్ సభ, రాజ్యసభ ఆమోదం పొందింది. తాజాగా దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ నేపథ్యంలో బిల్లు చట్టరూపం దాల్చింది. బిల్లు చట్టరూపం దాల్చడంతో ఇకపై ఢిల్లీలో ఐఏఎస్, ఐపీఎస్ లు సహా ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలపై నియంత్రణ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిపోయింది. ఢిల్లీ బిల్లుతో పాటు మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. వీటిలో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన మరణాల రిజిస్ట్రేషన్ బిల్లు, జన విశ్వాస్ బిల్లు ఉన్నాయి. మరోవైపు ఢిల్లీ సర్వీసుల బిల్లుపై చర్చ సందర్భంగా ఉభయ సభల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అయితే అధికారపక్షానికి ఎక్కువ మెజార్టీ ఉండటంతో బిల్లులు పాసయ్యాయి.

# బూడిదగా మారిపోయిన

## భూతల స్వర్గం హవాయి..

**- కాలిపోయిన శవాలతో భయానకంగా!**



**హవాయి(ప్రశ్న న్యూస్ ):** శతాబ్దాల చరిత్ర కలిగిన, భూతల స్వర్గంగా పేరుగాంచిన హవాయి ద్వీపం బూడిద కుప్పగా మారిపోయింది. కార్చిచ్చు హవాయి దీవుల్లోని లహైనా నగరాన్ని దహించి వేసింది. నగరంలోని ఇల్లు, వాకిలి అంతా కాలిపోయాయి. ఎటు చూసినా కాలిపోయిన మృతదేహాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 70 మృతదేహాలను గుర్తించారు. మంగళవారం రాత్రి మొదలైన కార్చిచ్చు నగరాన్ని దహించివేసింది. హరికేన్ ప్రభావంతో బలమైన గాలుల కారణంగా మంటలు క్షణాల్లో నగరమంతా విస్తరించాయి. ప్రజలు భయంతో పరుగులు పెట్టారు. సహాయక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇళ్లు, వాహనాలు, జంతువులు, పక్షులు మంటల్లో కాలిపోయాయి. కార్చిచ్చు కారణంగా వేలాది మంది నిరాశ్రయులుగా మారిపోయారు. హవాయి చరిత్రలోనే ఇది రెండో అతిపెద్ద విపత్తు అని అధికారులు తెలిపారు. హవాయిలో ప్రస్తుతం 12 వేల మంది నివాసం ఉంటున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588